జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

రంగారెడ్డి | శుక్రవారం 26 డిసెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 281 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## చెప్పేది వినండి..

- మీ ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు
- ఎప్పుడూ ప్రసంగాలకు పరిమితం కాలేదు.. పార్టీ అప్పగించిన ప్రతి పని చేశానని వ్యాఖ్య
- కాంగ్రెస్ కార్యకర్తగా పోస్టర్లు అతికించా, చెత్తను ఊడ్చానన్న శివకుమార్
- ప్రతిఫలంగా ఏం ఆశిస్తున్నారని ప్రశ్నిస్తే, నేను మీ ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని అసహనం



## కిలిమంజారో పర్వతంపై విషాదం

- హెలికాప్టర్ కూలి ఐదుగురి మృతి
- కిలిమంజారో పర్వతంపై కూలిన రెస్క్యూ హెలికాప్టర్
- అనారోగ్యానికి గురైన పర్యాటకులను రక్షించేందుకు వెళ్తుండగా ఘటన

## కేంద్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం

# హామీ నెరవేర్చండి

### కొబ్బరి పార్క్, ఆక్వా ల్యాబ్, మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయండి

### సూక్ష్మ నీటి సాగు విస్తరణకు రూ.695 కోట్లు కేటాయించండి

### కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరిన సీఎం చంద్రబాబు



**అమరావతి**

వ్యవసాయంఅనుబంధ రంగాలను సమగ్రంగా అభివద్ధి చేయడం, రైతుల ఆదాయాన్ని పెంపొందించేలా కేంద్రం మరింతగా సహకరించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. కొబ్బరి పార్క్, ఆక్వా ల్యాబ్, మ్యాంగో బోర్డుతో సహా వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ పునర్విభజన చట్టం2014, షెడ్యూల్ 13లో పేర్కొన్నట్టుగా రాష్ట్రంలో కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి రూ.2,585 కోట్ల అంచనాలతో డీపీఆర్‌ను వ్యవసాయ పరిశోధన, విద్య విభాగానికి సమర్పించినట్లు చెప్పారు. మరోవైపు రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివద్ధికి, అన్నదాతల సంక్షేమానికి తీసుకున్న చర్యలను, అనుసరిస్తున్న విధానాలను కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. వ్యవసాయంఅనుబంధ రంగాల్లో 10.70 శాతం వద్ధి నమోదు చేసినట్టు తెలిపిన ముఖ్యమంత్రి... ఇందుకోసం పంచ సూత్రాల ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతుపై ప్రధానంగా దష్టి పెట్టామని చెప్పారు. అమరావతి పర్యటనలో భాగంగా సీఎం క్యాంపు - మిగతా3లో



## రాజకీయానికి భీమవరం డీఎస్పీ జయసూర్య బలి

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫిర్యాదులో బదిలీ చేసిన ప్రభుత్వం
- గతంలో డీఎస్పీపై డిప్యూటీ సీఎం అవినీతి ఆరోపణలు
- అదే సమయంలో మంచి అధికారి అంటూ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కితాబు
- భీమవరం నూతన డీఎస్పీగా రఘువీర్‌విష్ణు నియామకం

**అమరావతి**

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డీఎస్పీ ఆర్.జి.జయసూర్య రాజకీయానికి బలయ్యారు. డీఎస్పీ అవినీతి ఆరోపణలకు సంబంధించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదుల నేపథ్యంలో ప్రభుత్వం ఆయనపై బదిలీ వేటు వేసింది. జయసూర్యను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. భీమవరం నూతన డీఎస్పీగా రఘువీర్‌విష్ణు నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా.. - మిగతా3లో



## క్రిస్టమస్ వేడుకల్లో వైయస్ జగన్

### తల్లి విజయమ్మతో కలిసి పులివెందుల చర్చిలో ప్రార్థనలు

**పులివెందుల**

క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకుని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్‌రెడ్డి గురువారంపులివెందులలోని సీఎస్ఐ చర్చిలో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జగన్ తల్లి విజయమ్మ, సతీమణి భారతితో పాటు కుటుంబ సభ్యులంతా కలిసి పులివెందుల వాసులతో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈరోజు ఎంతో సంతోషంగా క్రిస్మస్ పండుగ జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికి నా శుభాకాంక్షలు. ఒక నూతన విశ్వాసం ఆవిర్భవించిన ఈవేళ, మానవత్వాన్ని మరింత పరిమళింపచేసేలా, మన అంకితభావాన్ని పునరుద్ధరిస్తూ.. తద్వారా ప్రజలందరి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండేలా ముందుకు సాగుదాం. మరోసారి మీ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## చారిత్రాత్మక విజయం

- మార్చి 31 నాటికి నక్సలిజం అంతం
- "నక్సల్ రహిత భారత్ దిశగా ఒక ముఖ్యమైన మైలురాయి"
- అటు ఇది మన దళాలకు చారిత్రాత్మక విజయం. రూ. 1.1 కోట్ల రివార్డు ఉన్న నాయకుడి నిర్మూలనతో ఈ ప్రాంతంలోని మావోయిస్టుల నడ్డి విరిచినట్టే
- ఈ ఆపరేషన్ భారత ప్రభుత్వాన్ని మార్చి 2026 నాటికి మావోయిస్టు రహిత దేశాన్ని చేయాలనే తన లక్ష్యానికి దగ్గరి చేస్తోంది






## సోషల్ మీడియాపై ఆర్మీ కొత్త రూల్స్

- ఇన్‌స్టా చూడొచ్చు.. కానీ షరతులు వర్తిస్తాయి!
- సైనికుల ఇన్‌స్టాగ్రామ్ వినియోగంపై భారత సైన్యం కొత్త నిబంధనలు
- కేవలం చూసేందుకు, సమాచార సేకరణకు మాత్రమే అనుమతి
- పోస్టులు, లైక్‌లు, కామెంట్లపై కొనసాగుతున్న నిషేధం

# దేశం మెచ్చిన నేత అటల్ బిహారీ వాజ్ పేయి

- రాజధానిలో మాజీ ప్రధాని వాజ్ పేయి విగ్రహావిష్కరణ
- వాజ్ పేయి విగ్రహంతో పాటు ఆయన చరిత్ర ప్రజలకు తెలిసేలా స్మృతివనం ఏర్పాటు
- 26 జిల్లా కేంద్రాల్లో అటల్ విగ్రహాలు ఏర్పాటు
- వాజ్ పేయి శతజయంతి ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు



**అమరావతి**

చరిత్రను తిరగరాసిన, దేశం మెచ్చిన నేత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. వాజ్ పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా రాజధానిలోని వెంకటపాలెం వద్ద కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రజా రాజధాని అమరావతిలో అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలను నిర్వహించుకోవటం సంతోషంగా ఉంది. ప్రపంచం అంతా గుర్తించేలా అమరావతిని తీర్చిదిద్దటమే మా ధ్యేయం. స్ఫూర్తిదాత వాజ్ పేయి స్మృతి వనాన్ని అమరావతిలో నిర్మించడానికి ఇక్కడి రైతుల త్యాగమే - మిగతా3లో

## ఆటగాళ్ల ఎంపికలో బంధుప్రీతికి ఆనాడే అంతం



- ఇప్పుడు కష్టపడేతత్వం, నైపుణ్యం ఉన్న పేద పిల్లలు కూడా ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారు
- ప్రస్తుతం పేద కుటుంబాల పిల్లలు కూడా ప్రతిభ, కష్టపడే తత్వంతో క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారు
- ప్రధాని నరేంద్ర మోదీ

# పవన్ మార్క్ పాలిట్రిక్స్

**కాకినాడ :** జనసేనఅధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల మళ్లీ రాజకీయంగా పెద్ద శబ్దమే చేస్తున్నారు. గోదావరి జిల్లాల ప్రాంతంలో నిర్వహించిన సభలో ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిడదవోలు నియోజకవర్గంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడిన మాటలు ఏపీ రాజకీయ వర్గాల్లో ఒక్కసారిగా చర్చకు దారితీశాయి. ప్రత్యర్థులపై తీవ్రమైన పదజాలంతో మాట్లాడిన పవన్, తన ఆవేశాన్ని వేదిక మీదే స్పష్టంగా చూపించారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో, అధికారుల సమక్షంలోనూ ఆయన ఘాటైన భాషను ఉపయోగించడం చాలామందిని ఆశ్చర్యానికి గురిచేసింది. అక్కడితో ఆగకుండా మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో మరోసారి ఆయన అదే తీరులో స్పందించారు. వైసీపీకి భవిష్యత్తులో అధికారం దక్కకుండా చేస్తామని, ఆ పార్టీని రాజకీయ పార్టీగా కూడా గుర్తించబోమని ప్రకటించారు. తప్పులు చేసిన వారిపై చర్యలు తప్పవని, చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని కూడా ఆయన స్పష్టం చేశారు. అయితే ఈ వ్యాఖ్యలు ప్రజల్లోకి వెళ్లిన విధానం వేరుగా ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఎందుకంటే పవన్ ప్రస్తుతం అధికారంలో ఉన్న కీలక నాయకుడు. ప్రజలు ఇచ్చిన అధికారంతో చట్ట ప్రకారం చర్యలు తీసుకునే స్థితిలో ఉన్నారని, అలా ఉండి కూడా హెచ్చరికల స్థాయిలో మాట్లాడటం ఎందుకన్న ప్రశ్నలు మొదలయ్యాయి.సాధారణంగా విపక్షంలో ఉన్న పార్టీలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాయి, విమర్శలు చేస్తాయి. అది రాజకీయంగా సహజమే. ప్రస్తుతం ఆ స్థానంలో వైసీపీ ఉంది. వారు ప్రభుత్వం తప్పు చేసినా చేయకపోయినా ప్రశ్నలు లేవనెత్తుతారు. అప్పుడు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అవుతుంది. ప్రజల దృష్టి ఎప్పుడూ పాలకులపైనే ఉంటుందన్న విషయం నాయకులు గుర్తుంచుకోవాలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అధికారంలో ఉన్నవారు ఆవేశం చూపిస్తే, అదే ప్రజల్లో చర్చగా మారుతుంది.



సమస్యలకు పరిష్కారాలు చూపాల్సిన బాధ్యత పాలకులపై ఉంటుందని పలువురు చెబుతున్నారు.అయితే పవన్ ఈ రీతిలో మాట్లాడటానికి వెనుక వ్యూహం ఉందని కొందరు విశ్లేషకులు అంటున్నారు. గత కొంతకాలంగా పార్టీ క్యాడర్‌పై ఆయన దృష్టి తక్కువగా ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం వారిని ఉత్సాహపరిచేందుకు ఈ తరహా మాటలు ఉపయోగిస్తున్నారని అంచనా వేస్తున్నారు. క్యాడర్‌కు సందేశం ఇవ్వాలంటే పార్టీ సమావేశాల్లో మాట్లాడటం సరైనదని, ప్రభుత్వ కార్యక్రమాల్లో మాత్రం భాష హుందాగా ఉండాలని అభిప్రాయం వినిపిస్తోంది. ఇదే సమయంలో గతాన్ని గుర్తు చేసే వారు కూడా ఉన్నారు. 2019 ఎన్నికల సమయంలో అధికారంలోకి రానివ్వనని చెప్పినా పరిస్థితి భిన్నంగా మారిందని వారు గుర్తు చేస్తున్నారు. అందుకే రాజకీయంగా శపథాలు, సవాళ్లకన్నా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే పనులు చేయడం నాయకులకు మేలు చేస్తుందని భావిస్తున్నారు. పవన్ నుంచి ప్రజలు కూడా అదే ఆశిస్తున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది.

పవన్ మార్క్

పరిపాలనలో ఫలితాలు సాధించడమే కాకుండా, రాజకీయ వ్యూహాలలోనూ పవన్ కళ్యాణ్ తనదైన శైలిని చూపించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడడంలో ఆయన పాత్ర అత్యంత కీలకమైంది. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ , భారతీయ జనతా పార్టీ ( మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, మూడు పార్టీల కలయిక అవసరమని ముందుగానే స్పష్టంగా చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనకు ముగింపు పలకాలంటే ఐక్యతే మార్గమని ఆయన రాజకీయంగా ధైర్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు గారి అరెస్టు సమయంలో బహిరంగంగా సంఘీభావం ప్రకటించి, రాజకీయంగా స్పష్టమైన వైఖరిని వెల్లడించడం అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది. అదే సమయంలో బీజేపీని కూటమిలోకి తీసుకురావడంలో, టీడీపీని ఎన్డీఏలో భాగం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. ఫలితంగా రాష్ట్రంలో కూటమి విజయం సాధించగా, జాతీయస్థాయిలో నరేంద్ర మోడీ గారి మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టడంలో కూడా ఆంధ్రప్రదేశ్ పాత్ర ఉందనే అభిప్రాయం బలపడింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎం హోదాతో పాటు కీలక శాఖలు దక్కాయి. గ్రామీణ నేపథ్యం ఉన్న శాఖలే తనకు కావాలన్న ఆయన కోరిక మేరకు పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖల బాధ్యతలు ఆయనకు అప్పగించారు. ఈ శాఖలలో ఆయనకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు రాష్ట్ర నిధులను సమర్థంగా వినియోగిస్తూ, గ్రామాల అభివృద్ధికి స్పష్టమైన దిశను నిర్ణయించారు. "పల్లె పండుగ" వంటి కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, పచ్చదనం వంటి మౌలిక వసతులు మెరుగుపడ్డాయి. గత రెండు సంవత్సరాలుగా జరిగిన ఈ అభివృద్ధి పనుల ఫలితంగానే ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి శాఖ జాతీయ స్థాయిలో నెంబర్ వన్ గా నిలిచింది.ఈ విజయం పూర్తిగా పవన్ కళ్యాణ్ గారి పనితనం, నిర్ణయశక్తి, ప్రజల పట్ల ఉన్న నిబద్ధత వల్లే సాధ్యమైందని చెప్పవచ్చు. రాజకీయాల్లో మాటలకే పరిమితం కాకుండా, పనితో ఫలితాలు చూపిస్తున్న నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఇప్పుడు రాష్ట్రానికే కాదు, దేశానికీ గుర్తింపుగా మారుతున్నారు.

# పాతపట్నం వైసీపీలో రగడ..రగడ

**శ్రీకాకుళం :** ఉత్తరాంధ్రాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కొన్ని నియోజకవర్గాలు కంచుకోటలుగా పేరున్నాయి. కానీ 2024 ఎన్నికలు ఆ అంచనాలను పూర్తిగా తలకిందులు చేశాయి. మొత్తం 34 అసెంబ్లీ స్థానాలు ఉన్న ఉత్తరాంధ్రలో వైసీపీకి కేవలం రెండు సీట్లు మాత్రమే దక్కాయి. అవి కూడా ఏజెన్సీ ప్రాంతాలకు పరిమితమయ్యాయి. దీంతో మైదాన ప్రాంతాల్లో, ముఖ్యంగా కీలక జిల్లాల్లో ఆ పార్టీ ఉనికి దాదాపుగా కనుమరుగైంది. ఈ పరిస్థితుల్లో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం నియోజకవర్గం పరిస్థితి ఇప్పుడు ప్రత్యేక చర్చకు వచ్చింది.పాతపట్నం వైసీపీకి ఒకప్పుడు బలమైన సీటుగా ఉండేది. 2014, 2019 ఎన్నికల్లో అక్కడ వరుసగా పార్టీ విజయం సాధించింది. 2024లో ఓటమి ఎదురైనా ఓట్ల శాతం మాత్రం గణనీయంగా వచ్చింది. దానికి ప్రధాన కారణంగా దివంగత మాజీ ఎంపీ పాలవలస రాజశేఖరం కుటుంబానికి ఉన్న బలమైన పట్టు అని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఎన్నికల తర్వాత ఈ నియోజకవర్గం లో వైసీపీ పరిస్థితి ఎలా ఉంది అన్నది ఆసక్తికరంగా మారింది.వైసీపీలో అంతర్గత వర్గపోరు పాతపట్నంలో పెద్ద సమస్యగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్ని వర్గాలను కలుపుకుని వెళ్లలేకపోయారని, 2019 నుంచి 2024 మధ్య కాలంలో పలుమార్లు ఈ విషయాన్ని పార్టీ అధినాయకత్వానికి తెలియజేశారని అంటున్నారు. అయినా సమస్య పరిష్కారం కాలేదని, చివరకు అదే ఎన్నికల ఫలితంపై ప్రభావం చూపిందని విశ్లేషిస్తున్నారు. హీరమండలం నుంచి ఆమె కుమారుడు జెడ్పీటీసీగా పోటీ చేసినప్పుడు కూడా వర్గపోరే ఓటమికి కారణమైందన్న అభిప్రాయం ఉంది. ఈ పరిణామాలతో నియోజకవర్గ రాజకీయ సమీకరణలు పూర్తిగా మారిపోయాయి.అదే సమయంలో 2024లో తెలుగుదేశం పార్టీ అక్కడ భారీ విజయం సాధించింది. దాదాపు పదిహేనేళ్ల తర్వాత వచ్చిన ఈ గెలుపు ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. కూటమి



పార్టీలన్నీ ఐక్యంగా పనిచేయడం, కొత్త అభ్యర్థిగా స్థానికంగా ప్రభావం ఉన్న మామిడి గోవిందరావు ను ముందుకు తీసుకురావడం కలిసి వచ్చాయి. గతంలో టీడీపీకి కీలకంగా ఉన్న కలమట కుటుంబాన్ని పక్కన పెట్టినా ఫలితం మాత్రం అనుకూలంగా మారింది. ప్రస్తుతం గోవిందరావు ఎమ్మెల్యేగా తన పట్టును బలపరుచుకుంటూ ప్రజల్లో చురుగ్గా తిరుగుతున్నారుఇక ఆయన ప్రారంభించిన ఆపరేషన్ ఆకర్ష్ రాజకీయంగా వైసీపీకి పెద్ద దెబ్బగా మారింది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సమయంలో పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజాప్రతినిధులు టీడీపీలో చేరడం సంచలనం సృష్టించింది. మరోవైపు జనసేన పార్టీ కూడా ఈ సీటుపై ఆశలు వదులుకోవడం లేదు. వచ్చే ఎన్నికల్లో పాతపట్నాన్ని కోరాలని చూస్తూ ఒక మహిళా నాయకురాలు గట్టిగా కదులుతున్నారు. ఆమె భర్తకు నామినేటెడ్ పదవి రావడంతో, ఆయన ప్రభావంతో కొంతమంది వైసీపీ నేతలు జనసేన వైపు మొగ్గు చూపుతున్నారని ప్రచారం సాగుతోందిఈ రెండు వైపుల నుంచి ఎదురవుతున్న ఒత్తిడితో వైసీపీ ఎలా నిలబడుతుం దన్నది ప్రశ్నగా మారింది. ఈ నేపథ్యంలో పార్టీ అధినాయకత్వం రెడ్డి శాంతిని పిలిపించి నియోజకవర్గాన్ని బలోపేతం చేయాలని సూచించినట్టు సమాచారం. పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తున్న హైకమాండ్ రానున్న ఎన్నికల నాటికి ఏ నిర్ణయం తీసుకుంటుందో అన్నది ఆసక్తిగా మారింది. మొత్తానికి పాతపట్నం రాజకీయాలు ఇప్పుడు కొత్త మలుపు తిరుగుతున్నాయనే మాట వినిపిస్తోంది.

# రంగా నాడుకు సిద్ధం..

**విశాఖపట్టణం :** సుమారు నాలుగు దశాబ్దాల క్రితం కాపు సమాజంలో రాజకీయ చైతన్యానికి నాంది పలికిన ఒక చారిత్రక ఘట్టం జరిగింది. కాపునాడు పేరుతో తొలి భారీ సభను వంగవీటి మోహన రంగారావు నిర్వహించారు. ఆ సమయంలో ఆయన విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నారు. కాపు సామాజిక వర్గానికి రాజకీయంగా గుర్తింపు, గౌరవం కావాలన్న ఆకాంక్షకు ఆ సభ ప్రతీకగా నిలిచింది. ఆ ఒక్క సభతోనే రంగా పేరు రాష్ట్ర రాజకీయాల్లో మార్మోగింది. విజయవాడ పరిధిలోనే పరిమితమయ్యే నేతగా కాకుండా, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక కేంద్రంగా ఆయన ఎదిగారు.రంగా రాజకీయ ప్రస్థానం సామాజిక ఉద్యమాలతో ముడిపడి సాగింది. పేదలు, బడుగు వర్గాల కోసం ఆయన చేసిన పోరాటాలు ప్రజల్లో ఆయనకు ప్రత్యేక స్థానం తెచ్చిపెట్టాయి. అయితే 1988 డిసెంబర్ 26న విజయవాడలోనే ఆయన హత్యకు గురికావడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనంగా మారింది. ఆ తర్వాత కూడా కాపునాడు వేదికపై అనేక మంది నాయకులు ముందుకు వచ్చి, సమాజంలో చైతన్యం కొనసాగించే ప్రయత్నాలు చేశారు.ఇప్పుడు అదే స్ఫూర్తితో విశాఖపట్నం వేదికగా 'రంగా నాడు' పేరిట ఒక భారీ సభ నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. రంగా వర్ధంతి సందర్భంగా జరిగే ఈ కార్యక్రమాన్ని ఆయన



అభిమానులు, అనుచరులు కలిసి నిర్వహిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రముఖులను ఆహ్వానిస్తూ, విశాఖ బీచ్ వద్ద లక్ష మందికిపైగా ప్రజలతో సభ నిర్వహించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నారు. ఈ ప్రకటనతోనే విశాఖ జిల్లా తో పాటు కోస్తా ప్రాంతం అంతటా ఆసక్తి నెలకొంది.ఈ సభలో ఏ అంశాలు ప్రస్తావిస్తారు, ఎలాంటి తీర్మానాలు తీసుకుంటారు అన్నదానిపై ఇప్పటికే చర్చలు మొదలయ్యాయి. రంగా తన జీవితమంతా సామాజిక న్యాయం కోసం అంకితం చేశారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని అభిమానులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం జూలై 4న ఆయన జయంతి రోజున, అలాగే డిసెంబర్ 26న వర్ధంతి రోజున విగ్రహావిష్కరణలు, నివాళి కార్యక్రమాలు నిర్వహించడం సంప్రదాయంగా మారింది. కానీ ఈసారి విశాఖలో లక్షలాది మందితో సభ నిర్వహించాలనే ఆలోచన రాజకీయంగా, సామాజికంగా కూడా ఉత్కంఠను పెంచుతోంది.సాగర ఘోషలా సాగే ఈ రంగా నాడు సభ ఎటువంటి రాజకీయ ప్రకంపనలకు దారితీస్తుందా అన్న ప్రశ్న కూడా వినిపిస్తోంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్‌లో కాపులు అతి పెద్ద సామాజిక వర్గంగా ఉన్నారు. రాజ్యాధికారం తమకు దక్కాలన్న కోరిక దశాబ్దాలుగా నెరవేరకపోవడం వల్ల కొంత అసంతృప్తి ఉంది. అదే సమయంలో రంగా వంటి నేతల ఆశయాలను యువతకు చేరవేయాలన్న బాధ్యత కూడా ఉందనే భావన కనిపిస్తోంది. మరి విశాఖ వేదికగా జరిగే ఈ సభ ఎలాంటి సందేశాన్ని ఇస్తుందో, ఏ దిశగా చర్చను మళ్లిస్తుందో అన్నది చూడాల్సిందే. అయితే ప్రస్తుతం మాత్రం రంగా నాడుపై అందరి చూపూ కేంద్రీకృతమై ఉందన్నది వాస్తవం.

## దేశం మెచ్చిన నేత అటల్ బిహారీ వాజ్ పేయి

-మొదటిపేజీ తరువాయి

స్ఫూర్తి. చరిత్ర గుర్తించే విధంగా అటల్ బిహారీ వాజ్ పేయికి ఘనమైన నివాళి ఇవ్వాలనే స్మృతి వనం నిర్మిస్తున్నాం. అటల్ మోదీ సుపరిపాలనా యాత్ర బీజేపీ ప్రారంభించింది. 26 జిల్లా కేంద్రాల్లో అటల్ విగ్రహాలను ప్రతిష్ఠించేలా కూటమి సంయుక్తంగా పనిచేసింది. అమరావతిలో వాజ్ పేయి విగ్రహంతో పాటు ఆయన చరిత్ర, సుపరిపాలనను ప్రజలకు తెలిసేలా స్మృతివనం ఏర్పాటు చేస్తున్నాం. సుపరిపాలన దివస్ గా అటల్ జీ జన్మదినాన్ని నిర్వహించుకుంటున్నాం. తెలుగు నేలలో అలాంటి స్ఫూర్తి ఇచ్చే నేత ఎన్టీఆర్. వీరంతా చరిత్రను తిరగరాసిన నేతలు
నేషనల్ ఫ్రంట్ ద్వారా కాంగ్రేసతర పార్టీలను ఏకం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. వాజ్ పేయి ఎన్టీఆర్ మధ్య సుదీర్ఘ అనుబంధం ఉంది. జనసంఘ్ నుంచి భారతీయ జనతా పార్టీని ఏర్పాటు చేసిన ప్రయాణం కూడా అత్యంత కీలకం. మంచి వక్త, కవిగా, ప్రజాహృదయ నేతగా అటల్ బిహారీ వాజ్ పేయి దేశ మౌలిక సదుపాయాలకు బలమైన పునాది వేశారు. వాజ్ పేయి ప్రతిపాదించిన గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రహదారిని మొట్టమొదట తడ చెన్నైల మధ్యే ప్రారంభించాం. నాలెడ్జి ఎకానమీకి వెన్నెముక టెలికామ్ సెక్టార్ ను డీరెగ్యులేషన్ ప్రారంభించి ప్రగతికి పునాది వేశారు. ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ 4జీ రివల్యూషన్ తో ముందుకు దూసుకెళ్తున్నారు. పీపీపీ విధానంలో దేశాభివద్ధికి బీజం వేసి ఆచరణలో పెట్టి ఇప్పుడు అగ్రస్థానానికి తీసుకెళ్తున్నాం. ఓపెన్ స్కై పాలసీ, నగరాల మధ్య రహదారులు లాంటి వివిధ సంస్కరణలు దేశ ప్రగతికి కీలక బిందువుగా నిలిచాయి. దేశాన్ని అణుశక్తిగా మార్చి ప్రపంచానికి భారతీయుల సత్తా చాటిన ధీశాలి అప్పటి ప్రధాని వాజ్ పేయి. దేశం మెచ్చిన నేతగా మాజీ ప్రధాని వాజ్ పేయి చిరస్మరణీయులు. అందుకే ఆయన స్మారకాన్ని అమరావతిలో ఏర్పాటు చేసుకుంటున్నాం. ఎన్టీఆర్ లాంటి నేతల్ని కూడా గుర్తుంచుకునేలా అమరావతిలో స్మారకాన్ని ఏర్పాటు చేస్తాం. వాజ్ పేయి లాంటి ఉన్నత నాయకులతో రాజకీయం చేసి.. ఇప్పుడు చిల్లర వ్యక్తులతో రాజకీయం చేయటం సిగ్గు అనిపిస్తోందని సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రులు సత్యకుమార్ యాదవ్, పి.నారాయణ, కందుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం హామీ నెరవేర్చండి

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయానికి వచ్చిన శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి ఈ మేరకు వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో వ్యవసాయ అభివద్ధికి అగ్రికల్చర్ యూనివర్శిటితో సహా సీఎం సమర్పించిన వినతి పత్రంలో అంశాలివే.. పీఎం ఆర్కేవీవైపీడీఎంసీ పథకం కింద సూక్ష్మ సాగునీటి విస్తరణకు అదనంగా రూ.695 కోట్లు కేటాయించాలి. అరటి పంట రవాణాలో నష్టాలు తగ్గించేందుకు, మార్కెట్ యాక్సెస్ పెంచేందుకు రైల్వే వ్యాగన్ల ద్వారా అరటి రవాణాకు సబ్సిడీ కల్పించాలి. కొబ్బరి ఆధారిత పరిశ్రమల అభివద్ధి కోసం రూ.200 కోట్ల అంచనా వ్యయంతో కొబ్బరి పార్క్ ఏర్పాటుకు అనుమతి. పట్టు పురుగుల పెంపకం షెడ్లకు 202526 నుంచి నిలిచిపోయిన 'వీబీ జీ రామ్ జీ' కింద సాయం. ప్రకతి సాగులో శాస్త్రీయ పరిశోధనలకు ప్రాధాన్యత కల్పించాలి. పీఎంప్రణామ్ కింద నిధుల విడుదలను వేగవంతం చేయాలి. ఎన్ఎంఎన్ఎఫ్ 202627 సంవత్సరానికి 10,000 సహజ సాగు క్లస్టర్లకు అనుమతి ఇవ్వాలి. 202526లో మంజూరైన 5,000 క్లస్టర్ల నిర్వహణ ఖర్చులు కేంద్రం భరించాలి. రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది రైతులు సహజ సాగు అమలు చేస్తున్న నేపథ్యంలో, వచ్చే ఐదేళ్లలో 20,000 అదనపు క్లస్టర్ల కేటాయించాలి. ఆంధ్రప్రదేశ్‌ను సహజ సాగుకు జాతీయ వనరుల రాష్ట్రంగా ప్రకటించాలి. విజయవాడ, అమరావతిలో అత్యాధునిక ఆక్వా ల్యాబ్ ఏర్పాటు చేయాలి. పులికాట్ సరస్సు అభివద్ధి పనులకు నిధులు సమకూర్చాలి. ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా 20 మిలియన్ కిలోల హెచ్డీ బర్లీ పొగాకు సేకరణకు రూ.150 కోట్ల సాయం చేయాలి. రాష్ట్రంలో మ్యాంగో బోర్డు, ఐసీఏఆర్ ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటుకు అనుమతివ్వాలి. పీఎంఎంఎస్‌వై కింద సబ్సిడీ 60 శాతానికి పెంచాలి. అమరావతిలో అఖిల భారత రొయ్యల సమాఖ్య ఏర్పాటు చేయాలని కోరారు.

## రాజకీయానికి భీమవరం డీఎస్పీ జయసూర్య బలి

-మొదటిపేజీ తరువాయి

అక్టోబర్‌లో భీమవరం డీఎస్పీ ఆర్. గణేష్ జయసూర్యపై పలు ఫిర్యాదులు రావడంతో ఆయనపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రభుత్వాన్ని అప్పట్లో కోరారు. డీఎస్పీపై జనసేన పార్టీ నాయకులు, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకోవడం వంటి ఆరోపణలు ఉన్నాయి. దీంతో స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో మాట్లాడి, డీఎస్పీ ప్రవర్తనపై వివరణాత్మక నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఇదే విషయాన్ని ఆయన హోం మంత్రి, డీజీపీ కార్యాలయానికి సైతం తెలియజేశారు. ఈ వివాదం ఇలా ఉంటే డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణరాజు డీఎస్పీని సమర్థిస్తూ.. ఆయనకు మంచి ట్రాక్ రికార్డ్ ఉందని, పవన్ కళ్యాణ్ తప్పుడు సమాచారంతో మోసపోయి ఉండవచ్చని అన్నారు. ఏది ఏమైనా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫిర్యాదు నేపథ్యంలో తప్పని పరిస్థితుల్లో ప్రభుత్వం డీఎస్పీని బదిలీ చేయాల్సి వచ్చింది.

## ఏపీలో 70 అన్న క్యాంటీన్లు



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ ప్రజలకు శుభవార్త అందించింది. నియోజకవర్గ, మండల కేంద్రాల్లో అన్న క్యాంటీన్లు ఏర్పాటు కాబోతున్నాయి. మొత్తం 70 అన్న క్యాంటీన్లను ఒకేసారి ప్రారంభించడానికి కసరత్తు చేస్తున్నారు. జనవరి 10లోగా నిర్మాణ పనులు పూర్తి చేసి.. జనవరి 13 నుంచి 15 మధ్య ఈ క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నగరాలు, పట్టణ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లు విజయవంతం అయ్యాయి.. ప్రజల నుంచి ఆదరణ వస్తోంది. అందుకే గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లను విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలు చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కొత్తగా మొత్తం 70 క్యాంటీన్లను మంజూరు చేసింది. ప్రస్తుతం పట్టణాల్లో 205 అన్న క్యాంటీన్లు నడుస్తున్నాయి.. వీటిలో రోజుకు మూడు పూటలా కలిపి 2 లక్షల మందికి పైగా ప్రజలు తక్కువ ధరకే భోజనం చేస్తున్నారు. ఉదయం, రాత్రి టిఫిన్, మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారు. ఒక్కో పూటకు కేవలం రూ.5కే రుచికరమైన ఫుడ్ అందిస్తున్నారు. ఈ పథకం గ్రామీణ ప్రజలకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో నగరాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసిన 205 అన్న క్యాంటీన్ల ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నారు. ఇప్పటివరకు 7.20 కోట్ల మందికి పైగా ప్రజలు ఈ క్యాంటీన్లలో భోజనం చేశారు. ఇందులో మధ్యాహ్న భోజనం చేసిన వారి సంఖ్య 3.16 కోట్లు. ఉదయం అల్పాహారం 2.62 కోట్ల మంది, రాత్రి భోజనం 1.42 కోట్ల మంది తీసుకున్నారు. ఈ క్యాంటీన్లలో విశాఖపట్నం, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల నుండి అత్యధిక సంఖ్యలో పేదలు వస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ జిల్లాల్లోని క్యాంటీన్లలో రద్దీ ఎక్కువగా ఉంటోంది. పేదల ఆకలి తీర్చడమే ఈ క్యాంటీన్ల ముఖ్య ఉద్దేశ్యం. తక్కువ ధరకే నాణ్యమైన ఆహారాన్ని అందించడం ద్వారా ఎంతో మందికి అండగా నిలుస్తున్నాయి. ఇప్పుడు గ్రామాల్లో కూడా అన్న క్యాంటీన్లను ప్రారంభించనున్నారు.జిల్లాల వారీగా చూస్తే.. చిత్తూరు 7, గుంటూరు 5, శ్రీకాకుళం జిల్లా 5, తూర్పుగోదావరి 4, ఏలూరు 4, ప్రకాశం 4, కర్నూలు 4, విజయనగరం 3, అనంతపు?రం 3, అల్లూరి సీతారామరాజు 3, అనకాపల్లి 3, బీఆర్ అంబేద్కర్ కోనసీమ 3, పశ్చిమ గోదావరి 3, కృష్ణా 3, నెల్లూరు 3, అన్నమయ్య 3, కాకినాడ 2, తిరుపతి 2, పార్వతీపురం మన్యం 1, పల్నాడు 1, ఎన్టీఆర్ 1, శ్రీసత్యసాయి 1, నంద్యాల 1, కడప 1 క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నారు

# విస్సాపురం బెరయా బాప్టిస్ట్ చర్చిలో అంబరాన్నంటిన క్రిస్మస్ సంబరాలు

**ఎటపాక,డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):** లోకరక్షకుడు,శాంతి దూత ప్రభువైన యేసుక్రీస్తు జన్మదిన వేడుకలు ఎటపాక మండల వ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి.గురువారం తెల్ల వారుజాము నుంచే మండలంలోని చర్చిలన్నీ భక్తుల రాకతో కిటకిటలాడాయి.రంగు రంగుల విద్యుత్ దీపాలు,నక్షత్ర తోరణాలతో చర్చిలన్నీ ముస్తాబై పండుగ వెలుగులను పంచాయి.క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని,యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, కరుణ,సౌభ్రాతృత్వ మార్గంలో నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు.చిన్నారుల గానాలు, క్రిస్మస్ గీతాలు మిన్నంటగా,పాస్టర్ల సందేశాలు భక్తుల్లో భక్తిభావాన్ని ,చింతనను నింపాయి.లోకానికి శాంతిని ప్రసాదించిన క్రీస్తు జన్మదినం మానవాళికి శుభప్రదమని,ప్రేమ, శాంతి సందేశాలను భక్తులు కొనియాడారు.మండల పరిధిలోని విస్సాపురం గ్రామంలో గల బెరయా బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు కన్నుల పండుగగా సాగాయి.పాస్టర్ భీమయ్య,సంతోషి ఆధ్వర్యంలో సంఘ పెద్దలు, సభ్యులు కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.ప్రత్యేక ఆరాధనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు.అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి క్రీస్తు ప్రేమను చాటారు.కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఈ వేడుకల్లో పాల్గొనడం మండలంలో ఐక్యతకు అద్దం పట్టింది.శాంతి,సంతోషాల కలయికగా సాగిన ఈ వేడుకలు ఎటపాక మండలంలో పండుగ వాతావరణాన్ని నింపాయి.



## బంగ్లాదేశ్ లో మైనార్టీ, హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

### ఆవాజ్ జిల్లా అధ్యక్షులు చాంద్ భాష

**బద్వేల్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ పట్టణం ఆవాజ్ కార్యాలయం నందు ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు పి, చాంద్ భాషా ,బద్వేల్ పట్టణ ఆవాజ్ కమిటీ అధ్యక్షులు ఎస్ ,అబ్దుల్ సత్తార్ లు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో మైనార్టీ హిందువులపై జరుగుతున్న దాడులను ఖండించారు ఆ దేశంలో మత ఉన్మాదులు అమాయక మైనార్టీ హిందువుల పై దాడులు చేస్తున్నారు భలుకా జిల్లా ,దుబాలియా పట్టణం లో దుస్తులు తయారు చేసే కర్మాగారంలో కార్మికుడిగా ఉన్న దీపు చంద్రదాస్ అనే యువకుడు మొహమ్మద్ ప్రవక్తను దూషించాడనే నేపంతో అల్లరి మూకలు దారుణంగా కొట్టి చెట్టుకు కట్టేసి నిప్పు పెట్టడం చాలా దుర్మార్గమైన చర్యాఅని అన్నారు,ఈ దాడులకు ప్రధానమైన కారణం బంగ్లాదేశ్ విద్యార్థుల ఆందోళనలో కీలక పాత్ర పోషించిన ఇంకిలాబ్ మోంచ్ నాయకుడైన షరీఫ్ ఉస్మాన్ హాది పై గతవారం డాకా నగరంలో ముసుగు వేసుకుని దుండగులు కాల్పులు జరిపారు ఈ కాల్పులలో ఉస్మాన్ హాది కి తలకు బలమైన గాయమైంది అతన్ని ఆసుపత్రి తరలించగా వైద్యులు అతనికి సింగపూర్ లో తరలించి అక్కడ వైద్యం చేయిస్తుండగా ఉస్మాన్ హాది ఆసుపత్రిలో మరణించడం జరిగింది. అతని శవాన్ని బంగ్లాదేశ్ తీసుకురాగానే అల్లరి మూకలు దాడులు ప్రారంభించారు ఈ దాడులలో అమాయక హిందూ సోదరులు గాయపడ్డారు మరియు బంగ్లాదేశ్ లో ప్రముఖ వార్త పత్రికలయిన ది డైలీ స్టార్ , ప్రాథోమ్ ఆలో ,కార్యాలయాలను అల్లరి మూకలు ధ్వంసం చేసి నిప్పు పెట్టారు, మతోన్మాదులకు కులము , మతము ,ప్రాంతము ఉండదు ఇలాంటి దుర్మార్గపు దాడులను ఏ కులస్తుడు చేసిన ,ఏ మతస్థుడు చేసిన ప్రపంచంలో ఎక్కడ జరిగినా మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు ,బంగ్లాదేశ్ లో అమాయక హిందువులపై ఇంత జరుగుతున్నా భారత ప్రధాని నరేంద్ర మోడీ దాడులను ఖండించకపోవడం చాలా దుర్మార్గమన్నారు ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోడీ బంగ్లాదేశ్ వెళ్లి బంగ్లా ప్రభుత్వ అధిపతి అయినా మొహమ్మద్ యూనస్ తో చర్చలు జరిపి హిందువుల పైన దాడులు జరగకుండా చూడాలన్నారు,ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు ఎస్ , ఖాజా గౌస్ ,కేబీ రసూల్ ,ఎస్ దావూద్ , ప్రభాస్ , అబ్దుల్లా ,నాగూర్ పాల్గొన్నారు.



## ప్రపంచానికి శాంతి సందేశం ఇవ్వడమే నిజమైన క్రిస్టమస్!...

### త్రియేక దేవార్చా నాలయ పాస్టర్ ఏసురత్నం...








**వి.ఆర్.పురం,డిసెంబర్25(ప్రజా జ్యోతి)**క్రిస్మస్ క్రైస్తవుల ముఖ్యమైన పండుగలలో ఒకటి. ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా ఆనందంగా జరుపుకుంటారని క్రిస్మస్ ప్రాముఖ్యతయేసుక్రీస్తు జన్మదినంను స్మరించుకునే పండుగే క్రిస్మస్,అని త్రియేక దేవార్చనాలయ చర్చిపాస్టర్ ఏసు రత్నం,విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం,యేసు బేత్లహేములో జన్మించారని బైబిల్ చెబుతుందని,ఆయనఅన్నారు.సందేశం ప్రేమ,క్షమ,సేవ,శాంతి,క్రిస్మస్, రుపుకుంటారని,ఆయన తెలిపారు.చర్చిల్లో ప్రార్థనలు (మిడ్నైట్ మాస్)క్రిస్మస్ ట్రీ అలంకరణఇళ్లముందు నక్షత్రం (స్టార్) వెలిగించడంకేకులు, స్వీట్లు పంచుకోవడంపిల్లలకుబహుమతులు (సాంటా క్లాజ్ భావన) సాంటా క్లాజ్ ఎవరు? సాంటా క్లాజ్ అనేది సెంట్ నికోలస్,అనే దయాగుణం గలవ్యక్తి ఆధారంగా ఏర్పడిన పాత్ర మంచి పిల్లలకు బహుమతులు ఇస్తాడనే భావన ఉందన్నారు.క్రిస్మస్ సందేశంమనుషుల మధ్య సోదరభావంఅవసరమైన వారికి సాయం చేయడంద్వేషాన్ని విడిచిపెట్టి ప్రేమతో జీవించడమని చెప్పారు.భారతదేశంలో క్రిస్మస్క్రైస్తవులతో పాటు అన్ని మతాలవారు కూడా ఈపండుగను ఆనందంగా జరుపుకుంటారని ,సెలవుదినంగా పాటిస్తారని ,పండుగ వాతావరణం కనిపిస్తుందని వివరించారు.ప్రేమ,శాంతి, సోదరభావానికి ప్రతీకగా క్రిస్మస్ పండుగయేసుక్రీస్తు జన్మదినాన్ని స్మరించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ఘనంగా జరుపుకునే క్రిస్మస్ పండుగను ఈరోజు భక్తిశ్రద్ధలతోని ర్వహిస్తున్నామని,సూచించారు.ప్రేమ ,క్షమ,సేవ,మానవత్వం వంటివిలువలను ప్రపంచానికి చాటిచెప్పిన యేసుక్రీస్తు బోధనలు నేటిసమాజానికి అత్యంత అవసరమని,ఈసందర్భంగా గుర్తు చేశారు .చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, మిడ్నైట్ మాస్ కార్యక్రమాలు నిర్వహించగా,ఇళ్లలో క్రిస్మస్ ట్రీలు, నక్షత్రాలతో అలంకరణ చేశారు. కేకులు,స్వీట్లు పంచుకుంటూ పండుగఆనందాన్ని పరస్పరం పంచుకున్నామన్నారు.క్రిస్మస్ సందర్భంగా!అవసరమైన వారికి సహాయంచేయడం,పేదలను ఆదుకోవడంద్వారా యేసు బోధించిన నిజమైన సందేశాన్ని ఆచరణలోపెట్టాలని ఆయనపిలుపునిచ్చారు.క్రిస్మస్ పండుగమతాలకు అతీతంగాప్రేమ,శాంతి ,సోదరభావాన్ని పెంపొందించే పండుగగా నిలుస్తుందని,ఈపండుగ అందరి జీవితాల్లో ఆనందం,ఆశ,ఐక్యతను తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈసందర్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. త్రియేకదేవార్చనాలయంలో,సి.పి.ఎం,పార్టీ బృందం క్రిస్టియన్ సోదరీమణులందరికీ,శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వరరామచంద్రాపురం మండలంలోని సంతపాకాల వద్ద ఉన్న ప్రార్థనా మందిరంలో ఎం.పి.పి,కారంలక్ష్మి,చేతులమీదుగా క్రిస్టమస్ కేక్ కట్ చేసి జీసెస్ అందరి జీవితాల్లో సంతోషంగా ఉండాలని ప్రేమలో దీవెనలు అందించారు.ఈ ఆనందోత్సవ కార్యక్రమంలోసంఘస్తులు,పాస్టర్లు,సి.పి.ఎం,పార్టీ బృందం తదితరులు హాజరయ్యారు.

## నెల్లూరు టిడిపి పార్లమెంట్ కార్యదర్శిగా మునగపాటి సునీత సుబ్బరాజు...



**అనంతసాగరం డిసెంబర్ 25,ప్రజా జ్యోతి ప్రతినిధి :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు కార్యదర్శిగా మునగపాటి సునీత సుబ్బరాజు నియమితులైనారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో అనంతసాగరం మండలం వైఎస్ఆర్సిపి మెజారిటీని 700 ఓట్లు తగ్గించడంలో కీలక పాత్ర పోషించారు మునగపాటి సునీత నియామకంలో పార్టీ శ్రేణులు మిఠాయిలు పంచుతూ బాణాసంచ కాల్చుతూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మునగపాటి సునీత సుబ్బరాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రజా సమస్యలపై మరింత బాధ్యతగా పని చేస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వరకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తారని నాయకుల విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కార్యకర్తలు మునగపాటి సునీత సుబ్బరాజు కి అభినందనలు తెలియజేశారు.

## నారాయణరెడ్డి కుటుంబానికి ఆర్థిక సహాయం




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** కలిసి ఉంటే ఏ సమస్య రాదు యూనియన్ సభ్యులు బహుజన ఆటో యూనియన్ సంఘం సభ్యులు బుధవారం నారాయణరెడ్డి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు అనంతరం బహుజన ఆటో యూనియన్ సభ్యులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి కలిసిమెలిసి ఒకే కుటుంబంలో మా సంఘం తరఫున ఉండేవాడు మీ మందరం కలిసి కుటుంబానికి తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయం చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ఎదురూరు రామకృష్ణ,సంజీవయ్య, రామచంద్ర,పెద్దయ్య,శివ, శ్రీ రాములు,పెద్దయ్య,,రాజా హుస్సేన్,శేఖర్, బద్రి,తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ గోపవరం మండల కోశాధికారిగా డేరంగుల విజయ్ కుమార్



**బద్వేల్, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్):** బద్వేల్ నియోజకవర్గం టీడీపీ గోపవరం మండల కోశాధికారిగా డేరంగుల విజయ్ కుమార్ ను నియమించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ కి తాను చేసిన సేవలు గుర్తించి తనపై నమ్మకం తో ఈ పదవి అప్పగించినందుకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కు, బద్వేల్ నియోజకవర్గం సమన్వయ కర్త రితేష్ రెడ్డి కి,ఏ.పి.ఐ.ఐ.సి డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్ రెడ్డి కి, గోపవరం జడ్.పి.టి.సి కలువాయి జయరామిరెడ్డి కి,గోపవరం మండల యం.పి.పి గోపిదేశి కొండయ్య కి, గోపవరం మండల టీడీపీ అధ్యక్షులు మామిడి సుధాకర్ రెడ్డి కి ధన్యవాదములు తెలియజేశారు.

## అమరజీవి కామ్రేడ్ మంగరాజు ఆశయ సాధనే సీపీఐ లక్ష్యం!

### -గన్నవరంలో ఘనంగా 5వ వర్ధంతి వేడుకలు

### -నివాళులర్పించిన పార్టీ శ్రేణులు




**ఎటపాక,డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):**సీపీఐ మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,అమరజీవి కామ్రేడ్ కందుకూరి మంగరాజు సేవలు చిరస్మరణీయమని సీపీఐ నాయకులు కొనియాడారు.గురువారం ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో మంగరాజు 5వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో భాగంగా తొలుత సీపీఐ సీనియర్ నాయకులు వల్లభనేని సత్యనారాయణ పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం మంగరాజు కుమారుడు కందుకూరి సుధీర్ చంద్ర,పార్టీ శ్రేణులు ఆయన స్థూపం వద్ద నివాళులు అర్పించారు.నాయకులు మాట్లాడుతూ..మంగరాజు జీవితాంతం ప్రజా సమస్యల పరిష్కారం కోసమే శ్రమించారని గుర్తుచేశారు.ముఖ్యంగా పోలవరం నిర్వాసితులకు న్యాయం జరగాలని,వారి సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన గొప్ప నేత అని కొనియాడారు.నిత్యం ప్రజల మధ్య ఉంటూ, వారి పక్షాన నిలబడి ధర్నాలు, ఆందోళనలు చేపట్టేవారని తెలిపారు.మంగరాజు వంటి నిబద్ధత గల నాయకుడు మన మధ్య లేకపోవడం పార్టీకి, నియోజకవర్గానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము, ఎంపీటీసీ కంటే రాజు, మండల కార్యదర్శి ఎలీషాల, నాగరాజు, వరదా బ్రహ్మం, కందుకూరి సూర్యనారాయణ, ముసునూరి వెంకన్న బాబు, ఏడిద సుబ్బారావు, పూస రాఘవులు, గడ్డం వెంకటేశ్వర్లు,వెంకటరత్నం, సవలం శ్రీకాంత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకార్యదర్శిని పరామర్శించిన సిఐటియు నాయకులు



**డోన్ ప్రజా జ్యోతి :** సిఐటియు కర్నూలు జిల్లా కార్యదర్శి క్రిష్ణగిరి,వెల్దుర్తి మండలాల ఇన్చార్జి జె.నాగేశ్వరరావు తీవ్ర అనారోగ్యానికి గురి అయ్యారు.కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను గురువారం డోన్ సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం,సీనియర్ నాయకులు జి.కొండయ్య,సిఐటియు మండల కో కన్వీనర్ బి.నాగమద్దయ్య,జి.నాగేంద్ర,జి.రాజ్యలక్ష్మి తదితరులు పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## క్రిస్మస్ సందర్బంగా స్థానిక ఎంబీ చర్చ్ లో ప్రత్యేక ప్రార్ధన లో పాల్గొన్న - యువ నాయకులు వైస్సార్సీపి ఇంచార్జ్ రాజీవ్ రెడ్డి



**ఎమ్మిగనూరు డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):**పట్టణంలోని స్థానిక ఎంబీ చర్చ్ లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.క్రీస్తు జన్మదినం సందర్భంగా చర్చ్ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఈ సందర్భంగా ఎర్రకోట రాజీవ్ రెడ్డి స్థానిక ఎంబీ చర్చ్ పాస్టర్లకు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదాలను తీసుకోవడం విశేషంగా నిలిచింది ఇది మతసౌహార్దం, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలిచింది .అనంతరం ఎంబీ చర్చ్ లో జరిగిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో రాజీవ్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి పాల్గొని క్రీస్తు బోధనలైన ప్రేమ, కరుణ, శాంతి సందేశాలను స్మరించారు. ప్రార్థన అనంతరం చర్చ్ కు హాజరైన సోదరి-సోదరిమణులకు హృదయపూర్వకంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, క్రీస్తు ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కదిరి కోట సునీల్ కుమార్ జడ్పీటీసీ భీమ్ రెడ్డి, యువనాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన రామాపురం టిడిపి అధ్యక్షులు గాలివీటి సురేంద్ర రెడ్డి రాజంపేట పార్లమెంట్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ గంపాల వెంకటరమణ



**రాయచోటి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారికి గురువారం రామాపురం టిడిపి అధ్యక్షులు గాలివీటి సురేందర్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటరమణ లుకృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల టిడిపి అధిష్టానం పార్లమెంట్ కమిటీలు ప్రకటించగా అందులో పార్లమెంట్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంపల వెంకటరమణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం రాయచోటి లోని టిడిపి పార్టీ కార్యాలయంలో లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కి రామాపురం టిడిపి అధ్యక్షులు గాలివీటి సురేందర్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటరమణ లు శాలవ కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో టిడిపిని బలోపేతం చేయాలని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి పార్టీని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవదర్శన్ రెడ్డి, కుమ్మరపల్లి టిడిపి నాయకులు నందలూరు కోటిరెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి రామకృష్ణ గౌడ్, కదిరి నరసింహులు, రామాపురం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు పోశాల దర్బార్, నాయకులు పోశాల శ్రీనివాసులు, పో శాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**వేలేరుపాడు :25 డిసెంబర్ వేలేరుపాడు :ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ ) :** వేలేరుపాడు మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ వేడుకలు వేలేరుపాడు లోని దైవసన్నిధి చర్చి లో మరియు యర్రబోరు లోని సి ఎస్ ఐ చర్చి లోను ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి, చర్చి పాస్టర్ ప్రభాకర్ భక్తులను ఉద్దేశించి వాక్యోపదేశం చేశారు, ఏసుప్రభు పుట్టినరోజును ఘనంగా జరుపుకు న్నారు, ఇదే విధంగా వేలేరుపాడు మండలంలోని పూచి రాల లూథరన్ చర్చి, రెడ్డిగూడెం, గుళ్ళవాయిా చర్చి, యర్రబోర్ లోని హెబ్రోన్ చర్చి పాస్టర్ ఇమ్మానుయేల్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు, వేలేరుపాడు కలవరి టెంపుల్ చర్చి మొదలైన చర్చ్ లలో ప్రత్యేకమైన ప్రార్ధనలు జరిపి క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు,

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ




**ఎమ్మిగనూరు డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** స్థానిక పట్టణంలోని సి ఎస్ ఐ చర్చ్ మరియు %వీదీ% చర్చను ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి సందర్శించి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొని, క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమ, క్షమ, శాంతి మరియు మానవత్వ సందేశాన్ని ప్రపంచానికి అందించిన యేసు క్రీస్తు బోధనలు సమాజంలో మరింత విస్తరించాలని ఎమ్మెల్యే బీవీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చర్చ్ ఫాదర్స్, సంఘ సభ్యులు, స్థానిక నాయకులు మార్కెట్ చైర్మన్ క్రూ మల్లయ్య పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పనిచేసే కార్యకర్తలకు పదవులు గిఫ్ట రూపంలో వస్తాయి: భాస్కర్ల చంద్ర శేఖర్



**ఎమ్మిగనూరు డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ అధిష్టానం మేరకు నియోజకవర్గ శాసనసభ్యులు బీవీ జగనేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లాఉపాధ్యక్షులుగా నియమించినందుకు బివి కుటుంబానికి ఎల్లప్పుడు రుణపడి ఉంటానని అలాగే పార్టీ కొరకు అహర్నిశలు కృషి చేసినందుకు తెదేపాలో కష్టపడే వారికి పదవులు దక్కుతాయి అన్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలకు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీకి ప్రజా శ్రేయస్సు కోసం ఎల్లవేళలు కృషి చేస్తానని వారు తెలిపారు.

# మువ్వా-పూనెంల ఆత్మీయ ఆలింగనం





### : రాజకీయాలకు అతీతంగా 'సత్కార' సందడి!
### -రాష్ట్రాలు వేరైనా మనమంతా ఒక్కటే: టీడీపీ నేత మువ్వా శ్రీనివాస్
### -భద్రాచలం నూతన పాలకమండలికి శుభాకాంక్షలు
### -ఎటపాకలో అట్టహాసంగా

### సన్మాన కార్యక్రమం

**ఎటపాక,డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):** రాజకీయ హద్దులు చెరిపేస్తూ, ఆత్మీయ పలకరింపుల నడుమ ఎటపాక వేదికగా ఒక అరుదైన సన్మాన కార్యక్రమం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, అరకు పార్లమెంటు కార్యదర్శి మువ్వా శ్రీనివాస్ నివాసంలో బుధవారం అభిమానులు, ప్రజాప్రతినిధుల కోలాహలంతో సందడిగా మారింది. తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గ్రామ పంచాయతీ నూతన పాలకమండలి సభ్యులు మువ్వాను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. భద్రాచలం నూతన సర్పంచ్ పూనెం కృష్ణ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, స్థానిక నాయకులు మువ్వా శ్రీనివాస్ నివాసానికి చేరుకున్నారు. మువ్వా రాజకీయ అనుభవాన్ని,ఆయన అందించిన సేవలను కొనియాడుతూ పాలకమండలి సభ్యులు ఆయనకు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో మువ్వా సైతం పెద్ద మనసు చాటుకున్నారు. తనను గౌరవించిన సర్పంచ్ పూనెం కృష్ణను సాదరంగా ఆహ్వానించి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ, భావోద్వేగపూరితమైన వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్రాల విభజనతో సరిహద్దులు మారవచ్చు,ప్రాంతాలు వేరు కావచ్చు కానీ మనమంతా ఒకటే. సోదర భావంతో కలిసి మెలిసి ఉండటమే మన సంస్కృతి" అని ఆయన పిలుపునిచ్చారు. నూతనంగా కొలువుదీరిన భద్రాచలం పంచాయతీ పాలకమండలికి శుభాకాంక్షలు తెలుపుతూ, పదవులు కేవలం అధికారం కోసం కాదని, ప్రజల కష్టాలను తీర్చేందుకు వచ్చిన అవకాశమని గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజల మన్ననలు పొందేలా పాలన సాగించాలని ఆయన హితవు పలికారు. ఈ ఆత్మీయ కలయికలో ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్,నాయకులు అనుగోజు మురళి, పసుపులేటి రాంబాబు, పెద్దినేని వెంకటేశ్వర్లు, దాడి ప్రవీణ్, దాడి రమేష్, ముత్యాలు, గోసుల వీర్రాజు తదితరులు పాల్గొని సందడి చేశారు.

## బండిపాలెం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

### - భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్న పిన్నింటి
### - ప్రజల అభీష్టం మేరకే పంచాయతీలో అభివృద్ధి పనులు
### - డాక్టర్ అంబేద్కర్ విగ్రహం యువతకు ఆదర్శాన్ని కలిగిస్తుంది
### - సర్పంచ్ , ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి భానోజీ నాయుడు



**రణస్థలం ,ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రజా అభీష్టం మేరకే పంచాయతీలో అభివృద్ధి పనులు చేపడుతున్నా అని స్థానిక సర్పంచ్ , ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి భానోజీ నాయుడు అన్నారు. రణస్థలం మండలం రణస్థలం పంచాయతీ బండిపాలెం గ్రామంలో అంబేద్కర్ యూనియన్ కోరిక మేరకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు గురువారంనాడు నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా ,సమానత్వం , సామాజిక న్యాయాలకు ప్రతీకగా నిలిచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామం లో ఏర్పాటు చేయడం దార యువతకు ఆదర్శం కలుగుతుందన్నారు. గ్రామాభివృద్ధి , ప్రజల హక్కుల పరిరక్షణలో ఆయన ఆలోచనలు అందరికీ మార్గదర్శకమని తెలిపారు. ప్రజల సంతోషమే తన సంతోషమని , గ్రామ ప్రజలు కోరుకునే అభివృద్ధి పనులకు తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ , అప్పలనాయుడు , గొర్లె హరి , జనార్ధన , రమణ , చందక రమణ , సూరి చంటి , వార్డు మెంబర్లు ,పెంటయ్య , రాము ,మాస్టర్ ప్రేమ చంద్ నాయుడు , గోవింద్ , అంబేద్కర్ యూనియన్ సభ్యులు ,గ్రామ పెద్దలు ,మహిళలు పాల్గొన్నారు.

## క్రైస్తవ సమాజానికి అత్యంత పవిత్రమైన క్రిస్మస్ పండుగ: బుట్ట నీలకంఠ



**ఎమ్మిగనూరు డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి ):** పట్టణంలో భక్తి, ప్రేమ, ఐక్యత భావాలతో ఘనంగా జరుపుకున్నారు. మానవాళికి శాంతి, క్షమ, సేవా భావాన్ని బోధించిన ఏసుక్రీస్తు ప్రభువు జన్మదినాన్ని స్థానికులు భక్తిశ్రద్ధలతో, ఆనందకరంగా ఆచరించారు. ఈ సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక గారి భర్త, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ పట్టణంలోని 9వ వార్డులోని ఆర్.సి.యం చర్చ్ నకు వెళ్లి క్రైస్తవ సోదర%-%సోదరీమణులతో కలసి క్రిస్మస్ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చర్చిలో స్థానిక భక్తులతో కలసి ప్రార్థనలు, ప్రార్థనా సేవలు, శాంతి సందేశం పంచుకున్నారు. బుట్టా శివ నీలకంఠ, క్రైస్తవ సోదర%-%సోదరీమణులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజెశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "పేదల పట్ల ప్రేమ, బాధితుల పట్ల కరుణ, సమాజానికి సేమఇవి ఏసుక్రీస్తు మనకు ఇచ్చిన అసలు సందేశాలు. ఈ విలువలు ప్రతి మనిషి హృదయంలో నిలిచినప్పుడు మాత్రమే నిజమైన మానవత్వం వికసిస్తుంది. యేసుక్రీస్తు వారి సందేశంలో త్యాగం, క్షమ, సహనం వంటి గుణాలు సమాజాన్ని ముందుకు నడిపే బలంగా ఉంటాయని, మతాల మధ్య భేదాలు కాకుండా పరస్పర గౌరవం, ఐక్యత సమాజ అభివృద్ధికి పునాదిగా నిలుస్తాయని స్పష్టం చేశారు, ప్రతి మనిషి ఒక కుటుంబంలా కలిసిమెలిసి జీవించాల్సిన అవసరం ఈ క్రిస్మస్ మరొకసారి గుర్తుచేస్తుంది అని ఆయన పేర్కొన్నారు. ప్రజలతో కలిసి పండుగను జరుపుకోవడం ద్వారా ఆనందాన్ని పంచుకోవడమే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆశయమని, ప్రజల గుండెల్లో ప్రేమ, నమ్మకాన్ని నిలుపుకోవడమే పార్టీ రాజకీయాల పరమార్థమని ఆయన భావవ్యక్తం చేశారు. ఈ క్రిస్మస్ మహాపర్వం ఎమ్మిగనూరులో మతసామరస్యానికి, సామాజిక ఐక్యతకు, మానవత్వానికి ప్రతీకగా నిలిచింది, ప్రతి ఇంటికి శాంతి, సౌభ్రాతృత్వ సందేశాన్ని చేరవేసిందని నాయకులు తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్షి రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె. రాజశేఖర్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కోరిశెట్టి మధుబాబు, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు దొరబాబు నాయుడు, మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి, పట్టణ కార్యదర్శి గురువ మాభాష, మాజీ కౌన్సిలర్ చేనేత మల్లి, 15వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్, 5వ వార్డు నాయకులు ఇబ్రహీం, పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయ మని, బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు మంజునాథ్, 8వ వార్డు నాయకులు కిరణ్, బండారి యల్లప్ప, బండారి హనూక్, బండారి చక్రవర్తి, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి తిమ్మాపురం బజారి, నందవరం మండల బీసీ సెల్ అధ్యక్షులు బాపురం చిన్న రాముడు, సొగనూరు ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ గౌడ్, కడివేళ్ల కృష్ణ, కడివేళ్ల ఉరుకుందు గౌడ్, బనవాసి ఫారం రాజ్ కుమార్, మిట్ట సోమపురం సర్పంచ్ నరసింహులు, మాసుమన్ దొడ్డి శ్రీనివాసులు, తిరుపతయ్య, పోస్ట్ శ్రీను, కోటేకల్ గ్రామానికి చెందిన తయన్న, తిమ్మప్ప, వీరేష్, రాఘవేంద్ర, పాపన్న, దైవందిన్నే కె.వి. నాగరాజు, కె.వి. భరత్, బి. శీను, బి. శివ, పెద్ద మరివీడు మాజీ సర్పంచ్ దేవేంద్ర, రామాంజినేయులు, నాగేష్, రామకృష్ణ, నభి, తదితరులు పాల్గొన్నారు.



# సైదాపురం,రాపూరు,కలువాయి ఈ మండలాలు నెల్లూరులోనే?

**రాష్ట్రంలో కొత్తగా మదనపల్లె, మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గతనెల 27న ప్రాథమిక గెజిట్ నోటిఫికేషన్లు విడుదల చేసింది. అలాగే ఆరు కొత్తగా రెవెన్యూ డివిజన్లు కూడా ప్రతిపాదించింది.**

**ప్రజల అభ్యంతరాలతో రెవెన్యూ శాఖ నిర్ణయాలు**

**28వ తేదీ సీఎం తో మంత్రివర్గ ఉప సంఘం కీలక భేటీ**

**డిసెంబర్ 25 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో కొత్తగా మదనపల్లె, మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గతనెల 27న ప్రాథమిక గెజిట్ నోటిఫికేషన్లు విడుదల చేసింది. అలాగే ఆరు కొత్తగా రెవెన్యూ డివిజన్లు, ఒక మండలాన్ని ఏర్పాటు చేశారు. ఈ పునర్వ్యవస్థీకరణపై నెల రోజుల్లో ప్రజలు తమ సూచనలు, సలహాలు, అభ్యంతరాలు తెలియజేయాలని కోరిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు జిల్లాల కలెక్టర్లకు 500కుపైగా విన్నపాలు, అభ్యంతరాలు వచ్చినట్లు సమాచారం. వీటిలోనూ అత్యధికంగా నెల్లూరు జిల్లా నుంచే ఉన్నాయి. నెల్లూరు జిల్లాలో ఉన్న కలువాయి, సైదాపుర రాపూరు మండలాలను పునర్వ్యవస్థీకరణలో తిరుపతి జిల్లాలోని గూడూరు డివిజన్లో విలీనం చేశారు. ఈ నిర్ణయాన్ని మూడు మండలాల ప్రజలు, ప్రజాప్రతినిధులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తమను తిరిగి నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని కోరుతూ గత కొద్దిరోజులుగా అధికార టీడీపీ నేతలు, కార్యకర్తలే పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఇదే అంశంపై వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రభుత్వానికి వరసగా లేఖలు రాశారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రివర్గ ఉపసంఘం సభ్యులను, రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ ను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ పరిణామం ప్రభుత్వానికి ఆశ్చర్యం కలిగించింది. ప్రజలు ఇంతలా నిరసన వ్యక్తం చేస్తుంటే.. ఆ మండలాలను ఏ బి ప్రాతిపదికన తిరుపతిలో కలిపారన్న చర్చ మొదలైంది. దరిమిలా సీఎం చంద్రబాబే ఈ మండలాల పరిస్థితిపై నివేదిక తెప్పించుకున్నట్లు తెలిసింది. ప్రభుత్వ నిర్ణయానికి భిన్నంగా ప్రజలెందుకు స్పందిస్తున్నారు.. వారి ఆందోళనకు కారణాలు, స్థానిక అంశాలు, ఇంకా రాజకీయ పరిస్థితులపై వేర్వేరు నివేదికలు తెప్పించుకున్నారు. ప్రజా స్పందనను పరిగణలోకి తీసుకుని, ఆ తిరుపతిజిల్లాలో విలీనం చేసిన ఆ మూడు మండలాలను తిరిగి నెల్లూరులోనే కొనసాగించాలని ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ నెల 28న జరిగే సమావేశంలో ఈ విషయంపై మరింత స్పష్టత ఇవ్వనున్నారు. కర్నూలు జిల్లా ఆదోని మండలాన్ని విభజించి కొత్తగా 17 గ్రామాలతో పెద్దహరివాణం మండలాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీనిపైనా స్థానికంగా పెద్దఎత్తున నిరసనలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పెద్ద హరివాణం మండలం వద్దని, ఆదోనిలోనే కొనసాగించాలని పలు గ్రామాల ప్రజలు, సంఘాల ప్రతినిధులు రిలే నిరాహారదీక్షలు కూడా చేపట్టారు. ఇందుకు కారణం.. కొత్తగా ఏర్పాటు చేసిన పెద్ద హరివాణం మండల కేంద్రం సుదూరంగా కర్ణాటక సరిహద్దులో ఉండడమేనని ప్రజలు చెబుతున్నారు. ప్రతిపాదిత మండలంలోని 2-3 గ్రామాలకు మినహా ఎక్కువ గ్రామాలకు పెద్ద హరివాణం కనీసం 30-40 కిమీ దూరంలో ఉంటుందని.. పైగా ఆదోని వచ్చి అక్కడి నుంచి అక్కడకు వెళ్లాల్సి ఉంటుందని అంటున్నారు. అందుచేత తమ గ్రామాలను ఆదోనిలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు.

కలెక్టర్ల నుంచి నివేదికలు.. జిల్లాల పునర్వ్యవస్థీకరణపై ప్రజల నుంచి వచ్చిన విన్నపాలపై రెవెన్యూ శాఖ కలెక్టర్ల నుంచి నివేదికలు తెప్పించుకుంటోంది. ఈ నెల 28న కీలక సమావేశం నిర్వహించనుంది. వారు వ్యతిరేకిస్తున్న నిర్ణయాలను పునసమీక్షించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. తిరుపతి జిల్లాలో కలిపిన కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను ప్రజల కోరిక మేరకు తిరిగి నెల్లూరు జిల్లాలోకి తీసుకురావాలని రెవెన్యూశాఖ ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఆదోని శ్రీ మండలం విభజనపై సంధ్యాల జిల్లా కలెక్టర్ నుంచి ఇప్పటికే సమగ్ర నివేదిక కోరింది. 28న జరిగే సమావేశంలో దానిపైనా నిర్ణయం తీసుకోనుంది. తదనంతరం ముఖ్యమంత్రికి నివేదించనుంది. ఆయన సమక్షంలో చర్చించి తుది నిర్ణయాలు తీసుకున్న తర్వాత మంత్రివర్గం ముందుకు వెళ్తుంది. దాని ఆమోదంతో తుది నోటిఫికేషన్ జారీచేస్తారని రెవెన్యూ వర్గాలు తెలిపాయి.

# ఆడబిడ్డల భవిష్యత్తుకు అండగా ఉంటాం

# వారి విద్యకు పూర్తి భరోసాగా నిలుస్తాం. మంత్రి ఆనం



**డిసెంబర్ 25 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** ప్రభుత్వం తరఫున ఇంటిని మంజూరు చేస్తున్నాం.తెలుగుదేశం పార్టీ తరఫున ఇన్సూరెన్స్ మొత్తాన్ని అందిస్తాం.యాక్సిడెంట్ బెనిఫిట్స్ సాధ్యమైనంత త్వరగా అందేలా చొరవ తీసుకుంటా. ఈ ప్రాంత ప్రతినిధిగా ఆ బిడ్డల బాధ్యత తీసుకుంటున్నా. రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన ఆడబిడ్డలను పరామర్శించిన మంత్రి. ఇటీవల ఆత్మకూరులో నెల్లూరు పాలెం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదం దుర్ఘటనలో తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు ఆడబిడ్డలను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరామర్శించారు. గురువారం ఆత్మకూరు రూరల్ మండలం బోయిల్లచిరువెళ్ల గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు చావల మాధవ మరియు వారి సతీమణి మనోజ ల చిత్రపటానికి మంత్రి ఆనం నివాళులర్పించారు. వారి కుమార్తెలు మనస్విని, లక్ష్మీ తేజస్వినిని దగ్గరకు తీసుకుని ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. వారిని ఓదార్చి.. తల్లిదండ్రులు లేని లోటు ఎవరు తీర్చలేనిది, ఈ దుర్ఘటన అందరినీ కలచివేసిందని మంత్రి తన బాధను వ్యక్తం చేశారు. ఆడబిడ్డల భవిష్యత్తుకు తాను అండగా ఉంటానని, ఈ ప్రాంత ప్రతినిధిగా వారి బాధ్యతను తీసుకుంటున్నట్లు మంత్రి ప్రకటించారు. మనస్విని (ఇంటర్ ద్వితీయ సంవత్సరం) మరియు లక్ష్మీ తేజస్విని (9వ తరగతి)విద్యాభ్యాసానికి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.వారికి ఉన్న మూడు ఎకరాల భూములను కూడా రెవెన్యూ సమస్యలను తొలగించి ఇద్దరికీ చెరిసగం భూములకు పట్టాలు తయారు చేయించి ఇవ్వాలని తాసిల్దార్ ను ఆదేశించినట్లు చెప్పారు. ప్రభుత్వం ద్వారా నూతన ఇంటిని మంజూరు చేయించి అధికారుల ద్వారానే ఆ ఇంటిని పూర్తి చేయిస్తామని మంత్రి స్పష్టం చేశారు. చనిపోయిన వారిద్దరూ తమ పార్టీ క్రియాశీలక సభ్యులైనందున పార్టీ తరఫున ఇన్సూరెన్స్ మొత్తాన్ని కూడా నారా లోకేష్ బాబు తో మాట్లాడి ఇప్పిస్తామని చెప్పారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి కూడా ఇద్దరు ఆడపిల్లలకు మరింత ఆర్థిక సహాయం చేస్తామని మంత్రి ప్రకటించారు. తల్లిదండ్రులు కోల్పోయిన బిడ్డలను ఆ ఇంటి పెద్దదిక్కులా స్వయంగా మంత్రి వచ్చి పరామర్శించి, ఆ ఆడబిడ్డల భవిష్యత్తుకు ధైర్యం చెప్పిన తీరు ప్రతి ఒక్కరిని కదిలించింది. ప్రమాదం జరిగిన రోజు ఆత్మకూరులోనే ఉన్న మంత్రి నేరుగా ఆత్మకూరు జిల్లా ఆసుపత్రికి వెళ్లి సంఘటనను తెలుసుకొని పరామర్శించారు. అంతటితో మరచిపోకుండా మానవతావాదిగా..నేడు స్వయంగా వారి ఇంటికి వచ్చి ఆ బిడ్డలకు తాను,తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఆ బిడ్డలకు ఏం కష్టం వచ్చినా తాను ఉంటానని నమ్మకాన్ని భరోసాను కల్పించారు.

# బిజెపి లోకి పలువురు నేతలు చేరికలు






**ఎమ్మిగనూరు డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** పట్టణం లో స్థానిక ఎస్పిహెచ్ కాలనీ అసెంబ్లీ బిజెపి కార్యాలయంలో మంత్రాలయం ఆత్మ నిర్భార్భరత్ నియోజకవర్గ ఇన్చార్జ్ గురురాజు దేశాయ్ సీనియర్ నాయకులు లలిత్ జైన్,21 వార్డ్ కౌన్సిలర్ %ఒ-ఆా% దయాసాగర్ అధ్యర్యంలో ఘనంగా మాజీ భారత ప్రధాని అటల్ బిహారి వాజపేయి జయంతిని ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంత లకు మరియు చేస్తున్న దేశ అభివృద్ధి ,పథకాలకు ఆకర్షితులైన 24 వ వార్డు మల్లికార్జున ఆధ్వర్యంలో చాకలి నాగరాజు, రంగన్న 17వ వార్డు బజారి, లక్ష్మన్న 14వ వార్డు వీ రఘు, వీరేష్,శ్రీనివాసులు ,ఈరన్న, అశోక్ లు చేరారు వారికి ఎమ్మిగనూరు %ఒ% మంత్రాలయం ఆత్మ నిర్భార్భరత్ నియోజకవర్గ ఇన్చార్జ్ గురురాజు దేశాయ్ సీనియర్ నాయకులు లలిత్ జైన్,21 వార్డ్ కౌన్సిలర్ %ఒ-ఆా% దయాసాగర్, నందవరం మాజీ సర్పంచ్ ఎల్ఎల్సీ కాల్వ చైర్మన్ రామన్న గౌడ్ వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అలాగే మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి గారి జయంతి సందర్భంగా బిజెపి నాయకులు కార్యకర్తలు కలసి ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింత మహిళలకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాస్కర్ శెట్టి, గాజుల సురేంద్ర, నందవరం మండల బిజెపి ఉపాధ్యాయులు హాలహర్వి భీమన్న బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఏపీ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సల్మా షిరీన్



**ఆత్మకూరు డిసెంబర్ 25,(ప్రజా జ్యోతి న్యూస్):** పవిత్ర క్రిస్మస్ శుభ సందర్భంగా చేజర్ల మండలంలోని పెళ్లేరు గ్రామ చర్చిలో సల్మా షిరీన్ క్రైస్తవ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని కేక్ కటింగ్ నిర్వహించారు,అందరూ జీసస్ చూపించిన సన్మార్గంలో నడవాలని సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఆంధ్ర రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు నాయకత్వంలో ఆత్మకూరు నియోజకవర్గంలో మైనార్టీల పట్ల సంక్షేమం అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి అభివృద్ధి కి తోడ్పడుతున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావి పెంచలరెడ్డి ,టీడీపి పార్టీ మండల అధ్యక్షులు షేక్.సిరాజుద్దీన్,చేజర్ల మండల సీనియర్ నాయకులు రావి లక్ష్మీ నర్సారెడ్డి, కోనంకి బాబు , చర్చి పాస్టర్ ఒడిగి రవీంద్ర బాబు ,ముస్లిం మైనారిటీ యువ నాయకులు మస్తాన్ షరీఫ్, కొప్పాల శ్రీను,అభిరామ్,క్రైస్తవ సోదరులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులు, గిరిజనుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పీజీఆర్ఎస్



**బాపట్ల డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు మరియు గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నేడు ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్ తెలిపారు.ప్రతి నెల చివరి శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్లో ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా అర్హులైన వారు తమ సమస్యలకు సంబంధించి అర్జీలు సమర్పించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.విభిన్న ప్రతిభావంతులు, గిరిజనులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నేరుగా జిల్లా కలెక్టర్కు తమ సమస్యలను వినిపించి పరిష్కారం పొందాలని ఆయన కోరారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో యువనేత రితేష్ రెడ్డి, ఆర్డీఓ చంద్రమోహన్



**బద్వేల్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ పట్టణం సిద్ధవటం రోడ్డులోని సీఎస్ఐ చర్చిలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కె. రితేష్ కుమార్ రెడ్డి, ఆర్డీఓ చంద్రమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసుప్రభువు దీవెనలతో అందరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు, క్రైస్తవ పెద్దలు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.


# జీవనశైలిలో మార్పుతోనే ఆరోగ్యవంతమైన జీవితం

**- మారుతున్న జీవన విధానం ,ఆహారపు అలవాట్లు వల్లనే అనారోగ్య సమస్యలు**

**- ప్రతీ ఒక్కరూ తమ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**- ఎమ్మెల్యే , రాష్ట్ర పి. యు.సి చైర్మెన్ కూన రవికుమార్**





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆరోగ్య వంతమైన జీవితానికి జీవన శైలిలో మార్పు అత్యవసర మని ఆమ దాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ .సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. పొం దూరు మండల కేంద్రంలో శ్రీవేద స్కూల్ ఆధ్వర్యంలో ప్రభావతి జాగృతి స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన గురువారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న జీవన విధానం , ఆహార అలవాట్లలో మార్పు వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఈ మేరకు ప్రతీ ఒక్కరూ తమ తమ ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి వహించాలని సూచించారు. ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్యం చేయించుకోవడం ద్వారా ఆరోగ్యం కుదుటపడటమే కాకుండా డబ్బు ఆదా అవుతుందన్నారు. చిరుద్యోగి అయిన ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు వసంతరావు ను ఆదర్శంగా తీసుకుని స్వచ్ఛంద సంస్థలు ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 238 మందికి పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స కోసం 22 మందిని జెమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ అన్నపూర్ణ ,శ్రీవేద స్కూల్ డైరెక్టర్ బోడ బాబూరావు , ప్రిన్సిపాల్ నల్ల రామకృష్ణ ,టీడీపి మండల అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , టీడీపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మీ, పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ , ఉపాధ్యాయులు మొదలాల రమణారావు , రిటైర్డ్ ఉపాధ్యాయులు కొరుకొండ విజయ్ కుమార్, కాలేపు శ్రీనివాస రావు , దండా మురళీ , దండా రవి, పి రామకృష్ణ , జెమ్స్ వైద్య సిబ్బంది ,శ్రీవేద స్కూల్ పాల్గొన్నారు.

# సిఎస్ఐ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**దువ్వూరు, డిసెంబరు 25( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలోని క్రిస్టియన్ క్వార్టర్స్ లో గురువారం సిఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.క్రిస్మస్ వేడుకల ప్రారంభ సూచకంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా కేకును కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.చర్చి ఫాదర్: రేవ .టీ. ఆర్బిష్ రాజ్ మాట్లాడుతూ జీసస్ క్రీస్తు బోధనలు సమాజంలో ప్రేమ, శాంతి, ఐక్యత భావాలను ఇలాంటి వేడుకలు విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మధ్య స్నేహభావాన్ని మరింత బలపరుస్తాయన్ని తెలిపారు.మండలంలోని పలు చర్చిల్లో క్రిస్మస్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యాయి. ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కళకళలాడుతున్నాయి.

## రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన

### నెల్లూరు జిల్లా టీడీపీ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీద రవిచంద్ర యాదవ్, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి



**డిసెంబర్ 25 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** నెల్లూరు నగరం సంతపేటలోని ఆనం నివాసంలో జరిగిన ఈ ఆత్మీయ సమావేశంలో టీడీపీ బలోపేతంపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి ఆనం.

## "ప్రజలకు కాకాణి క్రిస్మస్ శుభాకాంక్షలు "

### పాస్టర్ డేవిడ్ రాజు గారు, అనిల్ గారు, చర్చిలో ప్రార్ధనలకు హాజరైన సోదరీమణులు, చిన్న పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన కాకాణి.



**డిసెంబర్ 25 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):**సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండల కేంద్రంలోని జీసస్ క్రిస్ట్ క్రిస్టియన్ చర్చిలో ప్రజలతో కలిసి క్రిస్మస్ పండుగ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా?? కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు.క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న కాకాణిక్రిస్మస్ పండుగకు ఆహ్వానించిన పాస్టర్ డేవిడ్ రాజు గారికి, అనిల్ గారికి, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేసిన కాకాణి.
ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగను ప్రజలు అందరూ ఘనంగా నిర్వహించుకుంటున్నారు. ప్రతి క్రిస్మస్ పండుగకు చర్చికి వెళ్ళి, ప్రజలతో కలిసి జరుపుకోవడం ఆనవాయితీ. క్రీస్తు ప్రభువు మానవాళికి శాంతి, సమానత్వపు సందేశాన్ని అందించారు.క్రీస్తు ప్రభువు అందరూ కరుణ, దయ, ప్రేమతో మెలగాలని సూచించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచి, గౌరవాన్ని కల్పించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి గారు. క్రిస్టియన్ మైనారిటీల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకొని కార్యాచరణ రూపొందించి, వారి అభివృద్ధికి కృషి చేసిన జగన్మోహన్ రెడ్డి గారిని ప్రజలందరితో పాటు, క్రిస్టియన్ కుటుంబాలు గుండెల్లో పెట్టుకున్నారు. జగన్మోహన్ రెడ్డి గారిపై ప్రభువు క్రీస్తు దీవెనలు, ప్రజల సంపూర్ణ ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను.ప్రజలందరికీ హృదయపూర్వక క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా

## అరకు పార్లమెంట్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీఅధికార ప్రతినిధులుగా పాంగి రాద. గేమిలిబి మలమ్మలునియామకం.






**అనంతగిరి మండలం. డిసెంబర్ 25. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అరకునియోజక వర్గం అంటేనే తెలుగుదేశం పార్టీ అధినేత.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అమితమైన ప్రేమ అభిమానం.అభిమానంతోనే ఇద్దరు గిరిజన మహిళలకు ఉన్నత పదవులు ఇచ్చారు. అది కూడా పార్టీ పార్లమెంటు స్థాయిలో గిరిజన ప్రజానీకం పట్లచంద్రబాబు నాయుడుకు ఎంత విశ్వనీయత ఉందో ఈ పదవులే నిదర్శనం. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి గ్రామపంచాయతీ. పాతకోట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్త పాంగి రాధిక. బీంపోలు పంచాయతీ మహిళా సర్పంచ్ జన్ని బిమలమ్మ ఇద్దరు గిరిజన మహిళలకు అరకు నియోజకవర్గ పార్లమెంట్ అధికార ప్రతినిధులుగా నియమించినట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధినేత. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా ప్రకటించారని అరుకు నియోజక వర్గంతెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సివేరి దోన్నుదొర పత్రికా ప్రకటన విడుదల చేశారు. మహిళా ప్రతినిధులు పాంగి రాధిక. జన్ని బిమలమ్మలుమాట్లాడుతూ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధులుగా నియమించడం చాలా ఆశ్చర్యకరమైన విషయమని పార్లమెంట్ స్థాయిలో పదవులు వరిస్తాయని కలలో కూడా ఊహించలేదని ఇంతటి ఉన్నతమైన పదవుల బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు. అదేవిధంగా అరకు నియోజకవర్గం ఇంచార్జ్ దొరకు చేతులెత్తి హృదయపూర్వకంగా ప్రజా జ్యోతి పత్రిక ద్వారా ప్రత్యేకమైన ధన్యవాదాలు.కృతజ్ఞతలుతెలిపారు. అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని మహిళా ప్రతినిధులు తెలిపారు.

# గురుకుల బాలికకు శాలువా కప్పి సన్మానం

### వకృత్వ పోటీల్లో కుసుమశ్రీ ప్రతిభా ప్రదర్శన - పాఠశాలలో ఘన సన్మానం



**గుడిబండ, డిసెంబర్ 25 ( ప్రజా జ్యోతి) :** గుడిబండ :మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అగళి మండలం దొక్కలపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని ఐ.జి. కుసుమశ్రీ, జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వకృత్వ పోటీల్లో తన ప్రతిభను చాటింది.వినియోగదారుల హక్కులు, చట్టాలపై జరిగిన ఈ పోటీల్లో కుసుమశ్రీ మండల స్థాయిలో ప్రథమ బహుమతి, జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి సాధించి పాఠశాల గౌరవాన్ని పెంచింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ (జేసీ), జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) చేతుల మీదుగా ఆమె ప్రశంసాపత్రం, నగదు బహుమతి అందుకుంది.ఈ విజయాన్ని పురస్కరించుకొని గురువారం పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. విద్యార్థిని కుసుమశ్రీని ప్రిన్సిపాల్ ఎం. వరలక్ష్మి, ఎస్ఎంసీ చైర్మన్ జగదీష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు రమ, విద్యార్థినికి పోటీకి తగిన మార్గదర్శనం అందించి ప్రోత్సహించినందుకు ప్రత్యేకంగా ప్రశంసలు అందుకున్నారు.ఈ సందర్భంగా కుసుమశ్రీకి నోట్ బుక్స్, పెన్నులు అందజేసి, శాలువా కప్పి సత్కరించారు. విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై అభినందనలు తెలిపారు. విద్యార్థినికి ఈ ఘనత మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ప్రేరణ కలిగిస్తుందని ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# గిరక పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేసిన జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్





**నందవరం డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోనే మాచాపురం గ్రామంలో క్రిస్మస్ వేడుకల్లో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నియోజకవర్గ శాసనసభ్యులు బి వి జయ నాగేశ్వర్రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు జరిగినటువంటి అంగరంగ వైభవంగా రెండు ఎద్దుల గిరక పోటీలు క్రిస్మస్ పండగ సందర్భంగా నిర్వహించడం జరిగింది. పి కోటకొండ ఎద్దులు 3187 అడుగులు దూరం అలాగే 20వేల రూపాయలు మొదటి బహుమతి అందుకున్నారు. రెండవ బహుమతి లచ్చమారి గ్రామం ఎద్దుల 3103అడుగుల దూరం లాగి రెండవ బహుమతి 15000 రూపాయలు అందుకున్నారు. 3 వ హనుమాపురం గ్రామానికి చెందిన ఎద్దులు 3 వేలు అడుగులు లాగి 10000 రూపాయలు అందుకున్నారు. 4 గుడికల్లు గ్రామానికి చెందిన ఎద్దులు 2907 లాగి 8 వేల రూపాయలు అందుకున్నారు 5. గద్వాల జిల్లా గట్టు గ్రామానికి చెందిన ఎద్దులు 2804 అడుగుల దూరాన్ని లాగి 5000 రూపాయలను సొంతం చేసుకున్నారు 6. మాచాపురం గ్రామానికి చెందిన ఎద్దులు 2769 అడుగులు లాగి 3వేల రూపాయలను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా వచ్చిన వరకు గెలుపు ఓటమిలో సహజమేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందవరం ఎస్సై తిమ్మారెడ్డి టీడీపీ మండల కన్వీనర్ ఖాసింవలి సీనియర్ నాయకులు నడిపి పీర్సబ్ నాగలదిన్నె రంగయ్య శెట్టి, సుధీరు, కిషోర్ మాచాపురం ఎస్ బడేసాబ్ సద్దాం హుస్సేన్ మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మీరక్షణ మాధ్యేయం. పరిమిత స్పీడ్ పాటించాలి...

### నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు...

### ఎస్సై సంతోస్ కుమార్...





**వి.ఆర్.పురం,డిసెంబర్25(ప్రజా జ్యోతి)**మీరక్షణ మాధ్యేయం నియమనిబంధనలు తప్పకుండా పాటించాలని,వరరామచంద్రాపురం ఎస్సై సంతోష్ కుమార్,వాహన దారులను సూచించారు. గురువారం మండల కేంద్రంలో తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,వాహనదారులు ప్రతీ వాహనానికి ఇన్సూరెన్స్ ఉండాలని,పరిమిత స్పీడ్ మాత్రమే ఉండాలని,నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భారీవాహనాలు "సీట్ బెల్ట్"తప్పనిసరిగా ఉండాలని సూచించారు.డ్రైవింగ్ లైసెన్సు ఉండాలని ,స్పీడ్ నియంత్రణ కలిగి ఉండాలని,పేర్కొన్నారు.టూరిజం రోడ్డు సింగిల్ రోడ్డని,డ్రైవర్లు అది గమనంలో పెట్టుకొని జాగ్రగా డ్రైవింగ్ చేయాలని సూచించారు.శురక్షిత ప్రయాణం అలవర్చుకోవాలని డ్రైవర్లకు చెప్పారు.మందు సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ వాహన తనిఖీల్లో సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పలనాయుడు మృతి నాగవంశ సామాజిక వర్గానికి తీరని లోటు

### - నాగవంశ సంక్షేమ సంఘం అభివృద్ధికి ఆయన చేసిన కృషి అద్వితీయం

### - ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు



**భీమిలి , ప్రజాజ్యోతి న్యూస్ :**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ,జీవీఎంసీ 2 వ కార్పొరేటర్ , ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాడు అప్పలనాయుడు మృతి నాగవంశ సామాజిక వర్గానికి , తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. అప్పలనాయుడు మరణ వార్త తెలియగానే విజయవాడ నుండి బయలుదేరి ,భీమిలి మండలం గాడు వీధిలో నిర్వహించిన అప్పలనాయుడు అంత్యక్రియల్లో ఆయన పాల్గొని పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజా సేవకే జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు అప్పలనాయుడు అని ,ఆయన మృతి తనను ఎంతగానో దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. స్థానిక సమస్యల పరిష్కారంలో ఆయన చేసిన కృషి ,నాగవంశం సంక్షేమ సంఘం బలోపేతం కోసం నిరంతరం శ్రమించిన సేవలను గుర్తు చేశారు. ఆయన నేడు మన మధ్య లేకపోయినా అతని ఆశయాలు మనతో ఎప్పటికీ ఉంటాయని ,నాగవంశ సంక్షేమ సంఘం అభివృద్ధికి ఆయన చేసిన కృషి అద్వితీయమని రమణారావు పేర్కొన్నారు. ఈయనతో పాటు ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మి , టిడిపి రాష్ట్ర నాగవంశం సాధికారత సమితి సభ్యులు మద్దిల రమణి , వైకుంఠ రావు , డోకర అప్పల నారాయణ , ఏర్నింటి శ్రీనివాస రావు , నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్లు , కుల పెద్దలు అప్పలనాయుడు పార్ధీవ దేహానికి నివాళులు అర్పించారు.

# విదేశీ ప్రయాణికులకు శుభవార్త






## అన్నమయ్య జిల్లాలో 'పాస్‌పోర్ట్ ఫిర్యాదులపరిష్కార%వలసదారులసౌకర్య కేంద్రం' ప్రారంభం

### పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో ఆలస్యంపై తక్షణ పరిష్కారం

### విదేశీ వలసదారుల సమస్యల నమోదు మరియు సహాయం

### మోసపూరిత ఏజెంట్లపై కఠిన చర్యలు

**రాయచోటి, డిసెంబర్ 24 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా ప్రజల సౌకర్యార్థం పోలీస్ శాఖ మరో ముందడుగు వేసింది. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ గారు, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారితో కలిసి "పాస్‌పోర్ట్ ఫిర్యాదుల పరిష్కార మరియు వలసదారుల సౌకర్య కేంద్రాన్ని" రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఐజీ డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ మాట్లాడుతూ "మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే మా లక్ష్యం. అన్నమయ్య జిల్లా నుండి ఉపాధి కోసం, ఉన్నత చదువుల కోసం గల్ఫ్ దేశాలకు మరియు ఇతర విదేశాలకు వెళ్లే వారి సంఖ్య చాలా ఎక్కువ. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ ప్రక్రియలో తలెత్తే సాంకేతిక సమస్యల వల్ల సామాన్యులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. పారదర్శకమైన సేవలు అందించడమే కాకుండా, విదేశాల్లో ఇబ్బందులు పడే వలస కార్మికులకు ఈ కేంద్రం ఒక భరోసాగా నిలుస్తుంది." అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు మాట్లాడుతూ "జిల్లా ప్రజలు పాస్‌పోర్ట్ సమస్యల కోసం ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఈ ప్రత్యేక కేంద్రం ద్వారా పాస్‌పోర్ట్ దరఖాస్తుల పెండింగ్ సమస్యలను వేగంగా పరిష్కరిస్తాం. ముఖ్యంగా ఏజెంట్ల చేతిలో మోసపోయిన వలసదారులు లేదా విదేశాల్లో చిక్కుకుపోయిన వారి కుటుంబ సభ్యులు ఇక్కడ ఫిర్యాదు చేయవచ్చు. ప్రతి ఫిర్యాదును ప్రత్యేకంగా పర్యవేక్షించి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తాం. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు."ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం. వెంకటాద్రి గారు, రాయచోటి డిఎస్పీ శ్రీ యం.ఆర్. కృష్ణమోహన్ గారు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు, పి. రాజా రమేష్, పి.వెంకటేశ్వర్లు, పలువురు సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూములు ఆక్రమణ పై చర్య తీసుకోండి.

### ఎమ్మెల్యే సోమిరెడ్డి కి కరణాల వీధి విజ్ఞప్తి.




**ముత్తుకూరు ,డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)** కృష్ణపట్నం సముద్ర భూభాగాన కరణాల వీధికి చెందిన సాగు భూమిని ఆక్రమించి ఆక్వాగుంటలు చేస్తున్న అక్రమార్కులపై ప్రభుత్వం చర్య తీసుకోవాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి వందలాది కుటుంబాలు గురువారం విజ్ఞప్తి చేసినాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను కలిసి వినతిపత్రం ఇచ్చినామని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన కొంతమంది మా భూముల్లో ప్రవేశించి దౌర్జన్యం చేస్తున్నారని న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యేకు తెలుపుకున్నారు. అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## నేడే తుగ్గలి లో పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ జన్మదిన వేడుకలు



**తుగ్గలి డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి మండలం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఏమనగా రేపు శుక్రవారం(26-12-2025) వ తేదీ మన ప్రియతమ నాయకులు పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ జన్మదిన వేడుకలు తుగ్గలి మండల కేంద్రం శ్రీరాముల దేవాలయ ఆవరణమునందు సాయంత్రం నాలుగు గంటలకు జన్మదిన వేడుకలు నిర్వహించడం జరుగుతుంది కనుక తుగ్గలి మండలం నాయకులు రాష్ట్ర నాయకులు ప్రజాసంఘాల నాయకులు బూత్ ఇంచార్జిలు క్లస్టర్ ఇంచార్జిలు యూనిట్ ఇన్చార్జిలు సర్పంచులు మాజీ సర్పంచ్లు ఎంపీపీలు మాజీ ఎంపీపీలు మాజీ జెడ్పిటిసిలు అందరి ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల కమిటీ తెలిపారు.

## లక్కిరెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ గా డి.శోభ బాధ్యతలు స్వీకరణ




**లక్కిరెడ్డిపల్లె డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** లక్కిరెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ గా డి.శోభ గురువారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ శోభా మాట్లాడుతూ ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ చట్ట వ్యవస్థలను మరింత పటిష్టం చేస్తామని తెలిపారు. నేరాల నియంత్రణ, ప్రజలతో సమన్వయం పెంచుతూ పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ పోలీసు సిబ్బంది ఎస్ఐ శోభ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### జనసేన నేత మయాన మహమ్మద్ అలీ పఠాన్



**రాయచోటి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో గురువారం రోజు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. రాయచోటి పట్టణంలోని చిత్తూర్ రోడ్డు టీవీఎస్ షోరూం వెనుక ఉన్న బైబిల్ మిషన్ చర్చి నందు ఫాస్టర్ అబ్రహం గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రిస్మస్ వేడుకల్లో రాయచోటి నియోజకవర్గం జనసేన పార్టీ (పి.ఓ.సి) మయాన మహమ్మద్ అలీ పఠాన్ గారు కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మయాన మహమ్మద్ అలీ పఠాన్ గారు కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ, సేవ భావానికి ప్రతీక అని తెలిపారు. అన్ని మతాలు పరస్పర గౌరవంతో, సామరస్యంతో ముందుకు సాగినప్పుడే సమాజంలో ఐక్యత మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పాటిస్తూ సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఈ పవిత్రమైన సందర్భాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాయచోటి పట్టణంలో అన్ని వర్గాల ప్రజలు శాంతి, సౌభ్రాతృత్వంతో కలిసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ అతావుల్లా గారు, షేక్ ఇనాం, జనసేన పార్టీ మండల నాయకులు భరత్, రఫీతో పాటు క్రైస్తవ మత పెద్దలు, విశ్వాసులు మరియు పలువురు కార్యకర్తలు పాల్గొని వేడుకలను మరింత ఘనంగా నిర్వహించారు.

## నెల్లూరు టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులుగా బొర్రా బాబు..



**అనంతసాగరం డిసెంబర్ 25,ప్రజా జ్యోతి న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ నెల్లూరు టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా బొర్రా బాబు నియమితులైనారు. ఈ సందర్భంగా బొర్రా బాబు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో ఈ పదవి అప్పగించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి మండల అధ్యక్షుడు మెట్టుకూ రు కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం ప్రజాసేవ కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా అంకిత భావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా తెలిపారు

## రాజాల చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ





**శంఖవరం మండలం డిసెంబర్ 25(ప్రజా జ్యోతి రిపోర్టర్) :** ఏసు క్రీస్తు చూపిన మార్గంలో నడిచి సర్వ మానవాళి సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,శంఖవరం మండలం అన్నవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ కట్ అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మాట్లాడుతూ సంఘ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీస్తు బోధనలు సర్వమానవాళి ఆచరించదగ్గవన్నారు. ఏసు క్రీస్తు ప్రజలందరిపై ప్రేమ,దయ,కరుణ చూపిం చారని,మనమంతా వాటిని ఆచరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు నియో జకవర్గ సీనియర్ నాయకులు పర్వత సురేష్,వీర్ల సూరిబాబు,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్,కత్తిపూడి సొసైటీ అధ్యక్షులు గాబు కృష్ణమూర్తి,మండపం టీడీపీ నాయకులు పోలం చిన్నా,మాజీ వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్తిబాబు,కేళంగి జన తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం పత్తికొండ తాలూకా అధ్యక్షులుగా రాంపల్లి నాగభూషత్ రెడ్డి



**తుగ్గలి డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి మండల పరిధిలోని రాంపల్లి గ్రామానికి చెందిన నాగ భూషణ్ రెడ్డి ను ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం పత్తికొండ తాలూకా అధ్యక్షులుగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు బిర్రు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. ఆయన రాంపల్లి గ్రామంలో గురువారం రాత్రి జరిగిన సమావేశంలో మాట్లాడుతూ చాలామంది పేదరికంలో రెడ్లు కూడా ఉన్నారని ,అలాంటి వారిని విద్య ,వైద్య పరంగా ఆదుకోవడానికి రెడ్ల సంక్షేమ సంఘం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే పేద రెడ్లను ఆదుకోవడానికి ప్రభుత్వం కూడా సంక్షేమ పథకాలను రెడ్లకు కేటాయించాలని కోరారు.

## సీబీజెడ్ చర్చిలో క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ



**బాపట్ల డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని బాపట్ల పట్టణంలోని సీబీజెడ్ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లోక్‌సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ సతీమణి శిరీష కూడా హాజరై క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చ్ పాస్టర్లకు, ధైవజనులకు, ప్రజలకు వారు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వాన్ని సమాజంలో విస్తరించాలని వారు ఆకాంక్షించారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన ఇరిగెల సోదరులు




**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 25 :** డిసెంబర్ 25 క్రిస్మస్ సందర్భంగా ఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయంలో తాలూకా జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, వారి సోదరులు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాలూకా ఎస్సీ సెల్ నాయకులు డాలు రత్నమయ్య మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని దేశంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రేమ కరుణ ద్వారా ప్రపంచ మానవాళిలో ఆనందం నింపిన ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయం అలాగే కూటమి ప్రభుత్వంలో క్రిస్టియన్ పాస్టర్లకు క్రిస్మస్ కానుకను అందించడం జరిగింది రాష్ట్రంలో 8,418 మంది పాస్టర్లకు గౌరవ వేతనం నిధులు విడుదల చేయడం జరిగింది ఇచ్చిన మాట ప్రకారం నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జోన్ కమిటీ సభ్యులు మాబు హుస్సేన్, రంగస్వామి, సజ్జల నాగేంద్ర, దూదేకుల బాబు, సాదక్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఘనంగా జరిగిన క్రిస్మస్ వేడుకలు



**డిసెంబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** చీకటిగా ఉన్న ప్రజలను కాపాడేందుకు ఏసుక్రీస్తు వెలుగే వచ్చాడని, పేదవారికి రక్షకుడు అయి ఉన్నాడని 2 వేల సంవత్సరాల క్రితం ఏసుక్రీస్తు మనవాలిగా జన్మించాడని రెవరెండ్ డాక్టర్ జాకోబ్ ఫ్రాంక్ ఉద్బోధించారు. డిసెంబర్ 25న ఏసుక్రీస్తు పశువులపాకులో కన్యయగు మరియా గర్భమున పశువుల పాకలో జన్మించిన కారణాన్ని పురస్కరించుకొని ప్రొద్దుటూరు నియోజకవర్గం అంతా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగా రామేశ్వరం సిఎస్ఐ చర్చి నందు తెల్లవారుజామున 4 గంటలకు ప్రత్యేక ఆరాధనను ఆయన నిర్వహించారు. ఈ ఆరాధనకు కుల మత భేదాలకు సంబంధం లేకుండా ఎంతోమంది భక్తులు పాల్గొన్నారు. యవనస్తులు ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ప్రత్యేక భక్తి గీతాలను ఆలపించారు. సంఘ పెద్దలు అలాగే క్రైస్తవులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్బంగా జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చర్చిలకు కేకులు పంపిణీ....!!!



**జి.కొండూరు:( డిసెంబర్ 25, ప్రజా జ్యోతి నాగేశ్వరరావు బ్యూరో జి.కొండూరు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ తదితరులు కలిసి క్రిస్మస్ పర్వ దినాన్ని పునస్కరించుకొని జి. కొండూరు లోని అన్ని చర్చిలకు కేకులు పంపిణీ చేసారు. ఈ సందర్బంగా నేవారు మాట్లాడుతూ...ఈ సందర్బంగా జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ మాట్లాడతూ...ఈ క్రిస్మస్ పండగను క్రిస్టియన్స్ అంతా కుటుంబ సభ్యులతో కలిసి అందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరారు.అలాగే ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మైలవరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలని దేవుని కృప ఆయన కుటుంబ సభ్యుల మీద ఉండాలని కోరుకున్నారు. అనంతరం పాస్టర్స్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలోపజ్జూరు విజయ్ కుమార్ ,(జి కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు) పజ్జూరు శ్రీనివాసరావు , (మీసేవ) బడుగు బుజ్జి బాబు గారు,(గ్రామ సెక్రెటరీ) పటా పంచుల నరసింహారావు , వ కుమార్, బేతపూడి ఏసు బాబు , పజ్జూరు శివాజీ, పజ్జూరు దినేష్ పాల్గొన్నారు.

## స్వమిత్వ సర్వే ఫేజ్ 3 పై పొందూరు లో గ్రామసభ

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**స్వమిత్వ సర్వే ఫేజ్ 3 లో భాగంగా పొందూరు గ్రామ పంచాయతీ పరిధి లో గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ రేగిడి లక్ష్మీ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ స్వమిత్వ సర్వే ద్వారా గ్రామ పంచాయతీ పరిధిలోని పరిధిలోని ప్రతీ ఇంటి స్థలం , ఆస్తికి ఖచ్చితమైన హక్కు పత్రాలు లభిస్తాయన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ సమిత్వ సర్వే కార్యక్రమానికి గ్రామ ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. సర్వే సిబ్బందికి అవసరమైన సమాచారాన్ని అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి



**డిసెంబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు పట్టణం నందు అన్నమా హాస్టల్ టౌన్ చర్చ్ నందు క్రిస్మస్ వేడుకలలో పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి.ఈ సందరరేగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డిని శాలువాతో సత్కరించిన టౌన్ చర్చ్ పాస్టర్లు,పెద్దలు. ఈ కార్యక్రమంలో నంద్యాల హరినాథ్ రెడ్డి,పొలిమేర రవీంద్ర నాథ్ రెడ్డి,బోనం గురివి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ గౌరవాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టిన మహానేత వాజ్పేయి : బూసి రెడ్డి



**శిరివెళ్ళ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 25 :** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో దేశ గౌరవాన్ని ప్రపంచ వేదికపై మరింత ఉన్నతంగా నిలబెట్టిన భారతరత్న, మహానేత, మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారి వాజ్పేయి అని నీటి సంఘం వైస్ చైర్మన్ బుసిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి గారి జయంతి సందరరేగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఆ మహనీయునికి బూసి రెడ్డి ఘన నివాళులు. అర్పించారు. భారతదేశ ప్రధానిగా వాజ్పేయి గారు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శేష ఓబుల్ రెడ్డి, సుబ్బారావు, చిన్న సర్వయ్య, భాష తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి ఆదర్శాలు దేశ అభివృద్ధికి మార్గదర్శకాలు

### 101 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి గణంగా నివాళులు అర్పించిన బిజెపి నాయకులు

### అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణీ చేసిన బిజెపి శ్రేణులు



**రాయచోటి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** భరతమాత ముద్దుబిడ్డ , భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి ఆదర్శాలు దేశ అభివృద్ధికి మార్గదర్శకాలు, అన్నమయ్య జిల్లా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో వాజ్‌పేయి 101 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి గణంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అటల్ జయంతిని సుశాసన దివస్ గా జరుపుకుంటున్నారన్నారు.అచంచలమైన నిబద్ధతతో సుపరిపాలనను అందించి భారతదేశానికి దిశా నిర్దేశం చేసిన దార్శనిక రాజనీతిజ్ఞుడు వాజపేయి గారని ,ప్రజాస్వామ్యం మరియు అభివృద్ధిపై ఆయనకు ఉన్న నిబద్ధత, విశ్వాసం నేటికీ మన దేశానికి మార్గదర్శకంగా నిలుస్తూనే ఉంటాయని కొనియాడారు. వాజపేయి జన్మదినాన్ని పురస్కరించుకొని రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు రోగులకు పండ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలోబిజెపి సీనియర్ నాయకులు శివగంగ రెడ్డి, డాక్టర్ పాలగిరి శ్రీనివాస కుమార్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గజపతిరాజు ,రాయచోటి అసెంబ్లీ కో కన్వీనర్ నిర్మల్ కుమార్ ,ఓబిసి మోర్చా అధ్యక్షుడు రేపన్న శివప్రసాద్, రాజశేఖర్ రెడ్డి ,బాలాజీ యాదవ్, వెంకటేష్, నందగోపాల్ ,బాబయ్య, బత్తల హరిబాబు ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శవంతంగా నిలిచిన కింతలి గ్రామం పైడి బాబూరావు కాలనీ వాసులు

- తమ సొంత నిధులతో నూతన రోడ్డు నిర్మాణం
- కాలనీవాసులను అభినందించిన గ్రామ సర్పంచ్ పైడి రామ్ ప్రసాద్



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలం కింతలి గ్రామంలో శ్రీ పైడి బాబూరావు కాలనీ వాసులు మండలానికే ఆదర్శంగా నిలిచారు. రూ. 10 లక్షల రూపాయల తమ సొంత నిధులతో నూతనంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి కాలనీ లో ఉన్న అన్ని రోడ్లను పూర్తి చేశారు. నూతన రోడ్డు నిర్మాణం కొరకు బాబూరావు గ జ్ఞాపకార్థం అతని కుమారుడు పైడి గోవిందరావు కింతలి గ్రామంలో తన తండ్రిగారి పేరున ఉన్నటువంటి శ్రీ పైడి బాబూరావు కాలనీకి తన వంతుగా రూ. 5,00,000 ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఊదర స్వభావాన్ని చాటుకున్నారు. కాలనీ లో ఉన్న కమిటీ సభ్యులు ఐకమత్యంతో నిర్మాణ పనులను పూర్తి చేసి గ్రామానికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందరరేగా గ్రామ సర్పంచ్ పైడి రాంప్రసాద్ ,ఎంపీటీసీ కూటికుప్పల హనుమంతరావు , గ్రామ పెద్దలు కాలనీ వాసులను , పైడి గోవిందరావు ను అభినందించారు.

## జీసస్ జన్మదిన సకల మానవాళికి శుభదినం : బ్రదర్ లక్క అనిల్ కుమార్




**శిరివెళ్ళ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 25 :** శిరివెళ్ల కామినేని పల్లె గ్రామం నందు జీసస్ జన్మదినం ప్రపంచంలోనే సకల మానవాళికి శుభదినం అని టిడిపి నాయకులు మాజీ ఉపసర్పంచ్ బ్రదర్ లక్కా అనిల్ కుమార్ పేర్కొన్నారు.ప్రేమ శాంతి సహనం మానత్వం గల కరుణామయుడు శాంతిదూత ఏసుక్రీస్తు జన్మదినం సందరరేగా గౌరవ శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ గారి తరుపున ఆయన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. జీసస్ జన్మదిన వేడుకలను జరుపుకునే క్రిస్మస్ పర్వదినం మనందరి జీవితాల్లో కొత్త వెలుగు నింపాలని మనసూర్తిగా కోరుకుంటూ క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు చూపిన ప్రేమ, క్షమ, సహనం, సేవ వంటి విలువలు శాతి సందేశం సకల మానవాళికి ఆదర్శం అని బ్రదర్ అనిల్ కుమార్ అన్నారు.

## ఏవీఎస్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక.



**ఆళ్లగడ్డ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆంధ్ర విద్యార్థి సంఘం చాగలమర్రి మండల నూతన కమిటీని వేయడం జరిగిందనీ లక్కు కార్తీక్ తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంకి ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్కు కార్తీక్. మరియు జిల్లా అధ్యక్షుడు యుగంధర్ మాట్లాడుతూ . ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల సమస్యల పై పోరాడుతూ నేషన్ స్టడీ కల్చర్ అనే నినాదాన్ని విద్యార్థుల కోసం పని చేస్తుంది అని తెలిపారు. చాగలమర్రి మండల అధ్యక్షుడు గా పూజనబోయిన వంశీ యాదవ్ నీ, మండల కార్యదర్శి కోచల తేజను నియోజకవర్గం కన్వీనర్ గా కనగని సాయినీ,సహాయక కార్యదర్శి గా పూజనబోయిన యశ్వంత్ నియోజకవర్గం కో కన్వీనర్ గా జిలాన్ నీ ఎన్నుకోవడం జరిగింది. వారు మాట్లాడుతూ. నా పైన నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత ను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ రెడ్డిఅన్నకు స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తురుక ప్రసాద్ అన్న కురాష్ట్ర కార్యదర్శి శంకర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజు గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ ఆంధ్ర విద్యార్థి సంఘాన్ని విద్యార్థులో చైతన్యాన్ని నింపుతూ ముందుకు వెళ్తానని ఈ సందరరేగా తెలియజేస్తున్నామని తెలిపారు.

## నందిగామలో కాకతీయ బిర్యాని రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత...!



**నందిగామ/జి.కొండూరు:( డిసెంబర్ 25, ప్రజా జ్యోతి నాగేశ్వరరావు బ్యూరో జి.కొండూరు):** మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గురువారం నందిగామ పట్టణంలో లక్ష్మీప్రసన్న థియేటర్ ప్రక్కన, విఘ్నేష్ ప్లాజా నందు నూతనంగా ఏర్పాటు చేసిన కాకతీయ బిర్యాని రెస్టారెంట్ ను ప్రారంభించి, వారికి శుభాకాంక్షలు.ఈ కార్యక్రమం లో నాయకులు, పాల్గొన్నారు.

# క్రైస్తవ సోదర సోదరీమణులకు, దైవజనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు...!!ఎమ్మెల్యే వసంత...!!





**జి.కొండూరు:( డిసెంబర్ 25, ప్రజా జ్యోతి నాగేశ్వరరావు బ్యూరో జి.కొండూరు):**మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ యేసు జననాన్ని స్మరిస్తూ నిర్వహిస్తున్న క్రిస్మస్ పండుగ ప్రారంభోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ముందుగా క్రైస్తవ సోదర సోదరీమణులకు, దైవజనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. క్రిస్మస్ కేకును కట్ చేసి, అందరితో పంచుకున్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ...ప్రపంచ మానవాళికి యేసుక్రీస్తు జీవితం ఆదర్శమని, యేసుక్రీస్తు బోధనల సారాంశాన్ని జనులంతా గ్రహించాలని పేర్కొన్నారు.అలాగే సర్వ మానవాళి శ్రేయస్సు కోసం యేసు క్రీస్తు తనను తాను తగ్గించుకొని పశువుల పాకలో జన్మించారని తెలిపారు. ప్రేమ, క్షమ, త్యాగం వంటి విలువలు నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. తనను తాను తగ్గించుకున్న వారే హెచ్చించబడతారని యేసు క్రీస్తు వివరించిన బోధనలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. లోక రక్షకుని జన్మదినాన్ని యావత్తు ప్రపంచం భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో ఘనంగా క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలు...!!

**జి.కొండూరు:( డిసెంబర్ 25, ప్రజా జ్యోతి నాగేశ్వరరావు బ్యూరో జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం లోని పలు గ్రామాలలో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పర్వదిన వేడుకలను క్రైస్తవ భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా కన్నులు పండువగ జరుపుకున్నారు. గురువారం తెల్లవారుజామున క్రైస్తవ సోదరులు చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనల లో పాల్గొన్నారు. ఏసుక్రీస్తు జన్మదిన ము ప్రపంచ మానవాళికి శుభసూచకమని ఆయన చూపిన ప్రేమ ,దయ, క్షమాగుణం , ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. క్రీస్తు బోధనలు ,సూచనలను సందేశాలను తూచా తప్పకుండా పాటించి సమాజానికి సేవ చేయాలన్నారు. జి కొండూరులోని సీ ఎస్ఐ పరిశుద్ధ మార్కు దేవాలయంలో సంఘ కాపరి ఎం జాన్ కోటేశ్వరావు, స్థానిక ఆర్సీఎం చర్చి ఫాదర్ మేడేపల్లి తామస్ క్రీస్తు బోధనలను భక్తులకు వివరించారు .ఈ సందర్భంగా వెలగలేరు, గంగినేని చెవుటూరు కౌలూరు విద్యానగరం తదితర గ్రామాల్లో ఉన్న చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించారు. ఆయా



చోట్ల కేకులను కట్ చేశారు. క్రిస్మస్ పర్వదిన సందర్భంగా హిందూ, ముస్లింలు క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ సందర్భంగా చర్చిలను లను రంగురంగుల విద్యుత్ అలంకరణలతో అలంకరించి నారు.

## జిల్లా టీడీపీ అధ్యక్షుడికి శుభాకాంక్షల వెల్లువ

### - మర్యాదపూర్వకంగా కలుసుకున్న మండల నేతలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియమించిన మొదలవలస రమేష్ కుమార్ ను గురువారం నాడు మండల టిడిపి నాయకులు ఆమదాలవలస లో రమేష్ ఇంటిలో మర్యాదపూర్వకంగా కలిశారు. పొందూరు మండలానికి చెందిన రమేష్ కుమార్ ను జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా నియమించడం ఆనందంగా ఉందన్నారు.రమేష్ ను కలుసుకున్నవారిలో టి.ఎన్ .టి.యు.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణ రావు,టీడీపీ జిల్లా పార్టీ కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, మండల ఉపాధ్యక్షులు బాడాన గిరి తదితరులు ఉన్నారు.

## శాంతిని స్థాపించుటకై క్రీస్తు జన్మించెను..

### పాటల ద్వారా ఆరాధిస్తున్న భక్తులు



**చాగలమర్రి , డిసెంబర్ 25(ప్రజా జ్యోతి న్యూస్) :** శాంతియుతస్థాపనకై ఏసుక్రీస్తు జన్మించాడని వివిధ సంఘాలలోని పాస్టర్లు గురువారం బోధించారు. సర్వ మానవాళి పాప పరిహారార్థమై పరలో కము నుండి దిగి వచ్చా డని , పశువులను వధిం చడం పాపములు పరిహరించవని పాపులను రక్షించుటకు క్రీస్తు ఈ లోకమునకు వచ్చారన్నారు. బైబిల్ గ్రంథంలోని పలువురు ప్రవక్తలు రాసిన ప్రవచనాలను చదివి వినిపించారు. పరిశుద్ధాత్మ శక్తితో జన్మించిన క్రీస్తు సాధారణ స్థితిలో పెరిగి పెద్దవాడయ్యారన్నారు. 30 సంవత్సరములు తల్లిదండ్రులను, సోదర సోదరీలను పోషించాడని, మూడున్నర సంవత్సరాలు అదుతే ఆశ్చర్యకారములు చేసి చిరస్మనీయుడుగా నిలిచారన్నారు. నిజముగా ప్రతి హ ృదయంలో క్రీస్తు జన్మించాలని భక్తులను కోరారు. సన్మార్గంలో నడవాలని సూచించారు. ఆరాధనలో పలువురు భక్తులు, పాల్గొన్నారు.

## అరకు పార్లమెంట్ నియోజకవర్గం ఉపాధ్యక్షుగా పాంగి రవీంద్రనియామకం.



**అనంతగిరి మండలం. డిసెంబర్ 25. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం. ఎగువ శోభ గ్రామపంచాయతీ శోభ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పాంగి రవీంద్రను అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా నియమించినట్లు అధికారికంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటన విధులు చేశారు.

## .క్రైస్తవులకు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి క్రిస్మస్ శుభాకాంక్షలు.



**డిసెంబర్.. 25( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ) :** క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని రాష్ట్రంలోని క్రైస్తవ సోదరసోదరీమణులకు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి, హ ృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఏసు ప్రభువు బోధించిన ప్రేమ, కరుణ, శాంతి మార్గాలు ప్రపంచ మానవాళికి ఎల్లప్పుడూ దిక్సూచిగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు.క్రీస్తు ఉపదేశాలను ఆదర్శంగా తీసుకుని అన్ని మతాల సంక్షేమం, సర్వతోముఖాభివ ృద్ధి లక్ష్యంగా తమ ప్రజా ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని క్రైస్తవుల అభివ ృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి, హామీ ఇచ్చారు.

## తండ్యాం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిభిరం




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవీ/ ఎయిడ్స్ (దిశ) వారి ఆదేశాల మేరకు, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో, ప్రభావిత గ్రామాలలో ఒకటైన పొందూరు మండలం తండ్యం గ్రామంలో జేమ్స్ ఆసుపత్రి, రాగోలు వారి సౌజన్యంతో ఘనంగా మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామస్తులు ఈ శిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. స్థానిక సర్పంచ్ కిల్లారి అప్పలనారాయణమ్మ, భాస్కరరావు మద్దిల హర్షిత, లింగాల అన్నపూర? (ఆశా వర్కర్), డాక్టర్ నవీన్ కళ్యాణ్ (మెడికల్ ఆఫీసర్, తాడివలస పిహెచ్సీ), లక్ష్మీనారాయణ (హెల్త్ అసిస్టెంట్), నాసిక శంకర్రావు (సెక్రటరీ), డాక్టర్ వై. శ్రీవల్లి (మెడికల్ ఆఫీసర్, జేమ్స్ ఆసుపత్రి), కె. ఈశ్వరరావు (ఆప్తమాలజిస్ట్), డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ బి. రాంప్రసాద్, జోనల్ సూపర్వైజర్ దివ్వల మల్లేశ్వరరావు, అలాగే స్థానిక క్లస్టర్ లింక్ వర్కర్ టి. ఉషారాణి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకొని మొత్తం 72 మంది ఉచిత వైద్య సేవలను పొందారు. క్యాంపులో సిబిఎస్ పరీక్షలతో పాటు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించబడటంతో పాటు అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సేవల ద్వారా గ్రామస్థుల ఆరోగ్య అవగాహన మరింత పెరిగింది. ఈ మెగా హెల్త్ క్యాంపు నిర్వహణకు సహకరించిన వైద్య సిబ్బంది, నిర్వాహకులు , సంబంధిత సంస్థలకు గ్రామస్తులు హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆటోలో ప్రయాణికురాలి బంగారం మాయం



**గుత్తి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్ :** గుత్తిలోని తాడిపత్రి రోడ్డులో నివాస ముండే అనిత నాలుగున్నర తులాల బంగారు ఆభరణాలు, రూ.4 వేల నగదు ఆటోలో చోరీకి గురయ్యాయి. అనిత తన పిల్లలతో కలిసి కల్లూరుకు ఆటోలో బయలుదేరింది. మిడుతూరు వద్ద బ్యాగులో ఉన్న బంగారు, నగదును పరిశీలించింది. కనిపించలేదు. ఆటో డ్రైవర్ని అడిగినా స్పందించలేదు. ఈ ఘటనపై బాధితురాలు గుత్తి ఎస్ఐ సురేష్ ఫిర్యాదు చేయడం జరిగింది

## దేశ గొప్పతనాన్ని చాటిన మహానుభావుడు వాజ్ పేయి.. ఎమ్మెల్యే వసంత...!!





**జి.కొండూరు:( డిసెంబర్ 25, ప్రజా జ్యోతి నాగేశ్వరరావు బ్యూరో జి.కొండూరు):** మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత అమరావతి రాజధానిలో వెంకటాయపాలెం వద్ద వాజ్పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ ఎమ్మెల్యే వసంత క ృష?ప్రసాదు మా ట్లాడుతూ......ఎంతో మందికి ప్రేరణను ఇస్తూ రాజనీతి కోవిదునిగా సమున్నత స్థానంలో నిలిచిన అటల్ బిహారి వాజ్ పేయి గారు ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రగామిగా చూడటమే ప్రధాన ధ్యేయంగా కృషి సల్పారని పేర్కొ న్నారు.సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వాజ్ పేయి గారు సామాన్య పౌరుల కష్టాలను అర్థం చేసుకున్నారు. ప్రభుత్వానికి దక్షత ఉంటే ఎంతటి పరివర్తనను తీసుకురావచ్చో చేతల్లో చూపించారన్నారు.అలాగే వాజ్ పేయి నాయకత్వం ఎన్నో రంగాల్లో గణనీయ ప్రభావాన్ని చూపించింది.ఆయన పదవీ కాలంలో సమాచార సాంకేతిక విజ్ఞానం (ఐటీ), టెలికం, కమ్యూనికేషన్స్ రంగాల్లో గొప్ప అభివ ృద్ధి జరిగిందన్నారు.సర్వ శిక్షా అభియాన్ వల్ల పేదలకు ఆధునిక విద్యను అందుబాటులోకి తెచ్చిందన్నారు. అనేక ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టేందుకు వాజ్ పేయి ఆధ్వర్యంలోని ప్రభుత్వం చొరవ తీసుకుందన్నారు.భారత ప్రజాస్వామ్య వ్యవస్థను, దాన్ని బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వాజ్ పేయి గారు గుర్తించి దానికి తగ్గట్లుగా ఆయన చేసిన క ృషి చేశారన్నారు. అంతర్జాతీయ వేదికలపై కూడా వాజ్పేయి భారతీయ ప్రాముఖ్యతను చాటి చెప్పారన్నారు.వాజ్ పేయి శత జయంతి వేళ ఆయన ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చేందుకు మనల్ని మనం పునరంకితం చేసుకోవాలన్నారు. వాజ్ పేయి గారు అనుసరించిన సుపరిపాలన, ఐక్యత, ప్రగతి అనే నియమాలను ప్రధాని మోదీ ప్రభుత్వం ద్వారా నెరవేరబోతోందన్నారు.అలాగేఅమరావతిలో అటల్ స్మ ృతివనం ఏర్పాటు చేసి అందులో 13 అడుగుల వాజపేయి గారి విగ్రహాన్ని ఆవిష్కరించడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరావు (బాల), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మృతిచెందిన వ్యక్తి కి ఆర్థికసాహాయం



**పెద్దకడబూరు డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** మండల పరిధి లో చిన్నతుంబలం గ్రామానికి చెందిన కెంగెరి ప్రభుదాస్ కెంగెరి ఉలిగప్ప ప్రమాదవశాత్తు గుండెపోటుతో మ ృతి చెందారు. ఈ విషాదకరమైన సమాచారం తెలుసుకున్న వెంటనే గౌరవ ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆయన తనయుడు, వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని మ ృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మ ృతుడి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మట్టి ఖర్చుల నిమిత్తం రూ.20,000/- నగదు సహాయం అందజేయడంతో పాటు, ఈ కష్టసమయంలో కుటుంబాన్ని పార్టీ తరపున ఎల్లవేళలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు %ఖూ%. యల్లప్ప, సోమప్ప దని, లింగన్న గౌడ్, మదిరి రాముడు, ముస్లిం వలి బాషా, మాజీ హైస్కూల్ చైర్మన్ %దీ%.బొడ్డన్న, వడ్డే భీముడు, మండల వైసీపీ ఇంటెలెక్చువల్స్ వింగ్ అధ్యక్షులు %ఖ%. బ్రహ్మయ్య, మండల వాలంటీర్స్ వింగ్ అధ్యక్షులు %ఖ%. నరసింహ ఆచారి, బరికి మల్లయ్య, కమ్మరి వీరేష్, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనూహ్యంగా కుటుంబ పెద్దను కోల్పోయిన ఈ కుటుంబానికి పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## పోరుమామిళ్లలో మెగా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఘన విజయం

### చీఫ్ గా ఎస్సై కొండారెడ్డి






**పోరుమామిళ్ల (డిసెంబర్ 25 ప్రజాజ్యోతి వెంకట శ్రీహరి బ్యూరో పోరుమామిళ్ల) :** పట్టణంలో నిర్వహించిన మెగా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహంగా, క్రీడాభిమానుల మధ్య ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.తుది పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు చీఫ్ గెస్ట్గా హాజరైన కొండా రెడ్డి గారు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత క్రీడలపై ఆసక్తి పెంచుకొని శారీరక ద ృఢత్వంతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. ఇలాంటి క్రీడా పోటీలు గ్రామీణ ప్రతిభను వెలికి తీయడంలో కీలక పాత్ర పోషిసాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్ను విజయవంతం చేశారు. విజేతలకు ట్రోఫీలు, మెడల్స్ అందజేయగా, పాల్గొన్న క్రీడాకారులందరినీ నిర్వాహకులు అభినందించారు.

## ధర్మవరం గ్రామంలో మురళిరాజు గారు పర్యటన



**కాకినాడ జిల్లా డిసెంబర్ 25 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ) :** కల్వరి బాప్టిస్ట్ చర్చ్ వారు నిర్వహించిన క్రిస్మస్ వేదిక లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మురళిరాజు ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామం లో కల్వరి బాప్టిస్ట్ చర్చ్ జరుగుచున్న పాస్టర్ బాబుల్ ఆహ్వానం మేరకు క్రిస్మస్ వేదికలో పాల్గొని కేక్ కటింగ్ చేసి ప్రారంభించిన మురళిరాజు క్రిస్మస్ వేదికలో 50మంది నిరుపేదలకు చీరలు పంపిణీ చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు మరియు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు మరియు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీక ృషం రాజు ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ల కాంతిసుధాకర్ ,ధర్మవరం గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయిగారు,ప్రత్తిపాడు ఎంపీటీసీ సేంద్రిపు భాస్కర్ ,బొల్లు నాగేశ్వరరావు , జువ్వల దొరబాబు ,పోకనాటి వెంకటేశ్వరరావు ,తూపాటి బాబ్జి ,యాళ్ల ఏసు ,రాపర్తి ప్రసాద్ ,జువ్వల ముసలయ్య ,రాపా అప్పన్న ,ముడదా ఏసు ,రాపా నీలాబాబు ,మారెళ్ళ అప్పనబాబు ,జువ్వల రాజా,కల్వరి బాప్టిస్ట్ చర్చ్ సభ్యులు యూత్,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అరకు పార్లమెంట్ నియోజకవర్గానికి ఇద్దరు ఉపాధ్యక్షులు

### జన్ని అప్పారావు. పాంగి రవీంద్రలునియామకం.



**అనంతగిరి మండలం. డిసెంబర్ 25. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. బోర్ర గ్రామపంచాయతీ పరిధి కోయిట గూడ గ్రామానికి చెందిన జె.అప్పారావు( బోర్ర గ్రామపంచాయతీ సర్పంచ్ ).ఎగువ శోభ గ్రామ పంచాయతీ పరిధి ఎగువ శోభ గ్రామానికి చెందిన పాంగి రవీంద్రలను అరకు పార్లమెంట్ నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా ఇద్దరు గిరిజన నేతలను నియమించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. అనంతగిరిమండలానికి చెందిన ఇద్దరు గిరిజన మహిళలు. ఇద్దరు గిరిజన నాయకులు మొత్తం నలుగురిని అరకు పార్లమెంట్ లోస్థానం కల్పించడం పార్టీ చరిత్రలో ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు.పార్టీ పెద్దలకు. అరకు నియోజకవర్గ ఇన్చార్జి దొరకు ప్రజా జ్యోతి పత్రిక ద్వారా క ృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల భూ సమస్యలపై మా సేవలు వినియోగించుకోండి

### తుగ్గలి మండల రైతుల భూ సమస్యలకు ప్రత్యేక క్యాంపులు

### తుగ్గలి తాసిల్దార్ రవి



**తుగ్గలి డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** నేడు భూమి అంటేనే ఒక సమస్య. ఆ భూమి నుండి ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు అది పరిష్కరించుకోవాలంటే ఏ అధికారి దగ్గరికి వెళ్లాలి ఎలా పరిష్కరించుకోవాలి, తెలియని అయోమయం పరిస్థితిలో ప్రజలు ఉన్నారు. అలాంటి పేద ప్రజల సమస్యలను తీర్చడానికి భూ సమస్యలకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు భూ సమస్యలపై ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తుగ్గలి తాసిల్దార్ రవి తెలిపారు. తుగ్గలి మండలంలో నిర్వహించనున్న రెవిన్యూ సదస్సులు ఈనెల 26న చెన్నంపల్లి,కడమ కుంట్ల, 27న జొన్నగిరి, ఎర్రగుడి, పగిడిరాయి, 29న తుగ్గలి, రాతన, ఎద్దులదొడ్డి, 30న పెండేకల్, ముక్కెళ్ల, 31న బొందిమడుగుల, లింగనేని దొడ్డి, గ్రామాలలో స్పెషల్ క్యాంపు లు ఉంటాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ రవి, కోరారు

# ముక్కోటి ఏకాదశికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**గుత్తి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్ :** గుత్తిలోని కొండపై వెలిసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి పూజలు చేయనున్నారు. హాజరుకావాలని నరసింహస్వామి ఆలయ కమిటీ సభ్యులు గురువారం గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను ఆహ్వానించారు. లక్ష్మీనరసింహ ఆలయ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, నాగయ్య ఆలూరుకు వెళ్లి ఎమ్మెల్యేని ఆహ్వానించారు. వేడుకలకు హాజరవుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# ముక్కోటి ఏకాదశికి అనంతపురం జిల్లా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలకు ఆహ్వానం



**గుత్తి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్ :** గుత్తిలోని కొండపై వెలిసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి పూజలు చేయనున్నారు. హాజరుకావాలని నరసింహస్వామి ఆలయ కమిటీ సభ్యులు గురువారం అనంతపురం జిల్లా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి గారిని ఆహ్వానించారు. లక్ష్మీనరసింహ ఆలయ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, నాగయ్య గుంతకల్ మాజీ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి ఆహ్వానించారు. వేడుకలకు హాజరవుతానని నైరుతి రెడ్డి గారు హామీ ఇచ్చారు.

# పోడూరు నూతన యెరూషలేము చర్చిలో ఘనంగా జరిగిన క్రిస్మస్ వేడుకలు.





**పాలకొల్లు /పోడూరు ప్రజాజ్యోతి. డిసెంబర్ 25.** పోడూరులోని నూతన యెరూషలేము పబ్లికల్ బాప్టిస్ట్ చర్చి నందు పాస్టర్ రుద్రరాజు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత సంఘ విశ్వాసులు ఏసు క్రీస్తు ప్రార్ధనా గీతాలను మధురంగా ఆలపించారు. చిన్నారులు ఒక్కొక్కరు బైబిల్ నందలి దేవుని వాక్యములను కొన్ని చెప్పగా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న విశ్వాసులను చిన్నారుల తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం పాస్టర్ రుద్రరాజు శ్రీనివాసరాజు దైవ సందేశం వినిపించారు. క్రీస్తును ఆరాధించే వారందరినీ క్రీస్తు అనుగ్రహిస్తాడని ఏసుక్రీస్తు దీవెనలు వారికి ఎప్పుడూ ఉంటాయని అన్నారు ఏసుక్రీస్తు లోకంలో అందరితో కలిసి ఉండటానికి కలిసి జీవించడానికి పరలోకం నుంచి వచ్చాడన్నారు. క్రీస్తును ఆరాధించే వారికి క్రీస్తు రక్షణగా ఉంటాడని అన్నారు. గత క్రిస్మస్ నుండి ఈ క్రిస్మస్ వరకు ప్రతి వారికి మంచి జరిగి ఉంటుందని చెడు ఉంటుందని చెడును కలుగ కుండా మంచి చెయ్యటానికి అందరినీ సంతోషంగా ఉండేలా ఈరోజున విశ్వాసులందరూ దీవించబడతారని పాస్టర్ తన దైవ సందేశంలో తెలిపారు. ఈ లోకంలో క్రీస్తు అందర్నీ ప్రేమిస్తూ అందరికీ రక్షణగా నిలుస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ ను కట్ చేసి అందరికీ పంచారు. ఈ వేడుకలలో సంఘ పెద్దలు విశ్వాసులు యవ్వనస్తులు చిన్నారులు పాల్గొన్నారు.

# ఎగువ శోభ గ్రామపంచాయతీ ప్రజలకు ఏసుక్రీస్తు జన్మదిన వేడుకల శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మట్టం శ్యామ్.



**అనంతగిరి మండలం. డిసెంబర్ 25. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం ఎగువ శోభ పంచాయతీ ప్రజలకు డిసెంబర్ 25.గురువారం రోజు ఏసుప్రభు పుట్టిన రోజు సందరరేగా క్రిస్టమస్ వేడుకల శుభాకాంక్షలు ఎగో వశోభ పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మట్టం శ్యామ్ తెలిపారు యేసయ్య దీవెనలు ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా ఉండాలని సుఖ సంతోషాలతో జీవించాలని. యేసయ్య దీవెనలు అందరికీ అందాలని.అనంతగిరి క్రైస్తవ చర్చి ప్రార్ధన మందిరంలో ప్రార్ధన చేశారు.

# గొప్ప విద్యాప్రదాత బిజివేముల వీరారెడ్డి





## టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

**బద్వేలు డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్) :** బిజివేముల వీరారెడ్డి 25వ వర్ధంతి సందరరేగా గురువారం మైదుకూరు రోడ్డులోని వీరారెడ్డి ఘాట్లో, నాలుగు రోడ్ల కూడలిలోని వీరారెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి మాట్లాడుతూ తాను చదువు కోకపోయినా విద్యవిలువ తెలుసుకుని ఎన్నో విద్యాసంస్థలు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు అండగా నిలిచిన గొప్ప విద్యా ప్రదాత బిజివేముల వీరారెడ్డి అని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనేత రితేష్ రెడ్డి అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లోనే ఒక తిరుగులేని నాయకుడిగా వీరారెడ్డి ఎదిగారని అన్నారు. రాష్ట్ర రాజ కీయాలలో తనకంటూ ప్రత్యేకతను చాటిన రాజ కీయ దురంధరుడు, విద్యా ప్రదాత దివంగత నేత బిజివేముల వీరారెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు. అలాగే భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి, లీలా కైవల్యా రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలకు హాజరైన తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు.

### ద్వేషించే వారిని సైతం ప్రేమించాలి - మానవాళికి ఏసుక్రీస్తు సందేశం ఇదే

### రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** క్రిస్మస్ పండుగ శాంతి,ప్రేమ,సోదర భావం,త్యాగం వంటి విలువలను సమాజానికి గుర్తు చేస్తుందన్నారు. రాజంపేట మండలం,గాలివారి పల్లె గ్రామం ,హరిజనవాడ నందు చర్చి నందు క్రిస్మస్ వేడుకలకు టిడిపి సీనియర్ నాయకులు కళాధర్ తో కలిసి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందరరేగా అయన మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించడానికి ఏసుప్రభు జన్మించారన్న చమర్తి,ద్వేషించే వారిని కూడా ప్రేమించేలా ఏసుప్రభు చేశారని చమర్తి జగన్ మోహన్ రాజు అన్నారు.అదే విధంగా రాజంపేట నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు ఒకటిగా ఉంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని చమర్తి జగన్ మోహన్ రాజు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి ముఖ్య నాయకులు,చర్చి పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ సి యమ్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్య ప్రభ



**కాకినాడ జిల్లా డిసెంబర్ 25 ( ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ) :** క్రిస్మస్ వేడుకలు సమాజంలో శాంతి మార్గాన్ని చూపిస్తాయని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ అన్నారు. గురువారం ప్రత్తిపాడు ఆర్.సి.యం చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలతో వేడుకలు ఆరంభించారు. సంఘ సభ్యులు ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగిస్తూ క్రీస్తు చెప్పిన శాంతి సన్మార్గంలో ప్రతి ఒక్కరు పయనిస్తూ పరులకు సేవలు అందించాలన్నారు.ప్రేమ,క్షమ,త్యాగం, మానవత్వం వంటి విలువలు సమాజానికి అవసరమన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ వేడుకలు శాంతి, సంతోష వాతావరణంలో జరిగిన వేడుకలో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చర్చి లోపల ఏసు క్రీస్తు జన్మ ఘట్టాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక ఏర్పాటు చేశారు. పేదలకు ఆహార పంపిణీ, అవసరమైన వారికి సహాయం వంటి సేవా కార్యక్రమాలను కూడా చర్చి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ చైర్మన్ కొమ్ములు కన్నబాబు, యాళ్ల జగదీష్,మాజీ సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వర్కింగ్ చైర్మన్ వెలుగుల నాని,సొసైటీ డైరెక్టర్ మదినే వెంకన్న దొర, గొడే హరీష్, శెట్టి బత్తుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని దుస్తులను పంపిణీ చేసిన టిడిపి నాయకులు..



**కంబదూరు డిసెంబర్:25(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, :** కంబదూరు మండల కేంద్రం లోని ఎన్టీఆర్ సర్కిల్ నందు ఉన్న న్యూ సి అండ్ ఐజి చర్చ్ నందు మేరీ క్రిస్మస్ పర్వదిన క్రైస్తవ సోదరులు గురువారం ప్రార్ధనలతో, భక్తి శ్రద్ధలతో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందరరేగా పాస్టర్ జోయెల్ ఏసు మహా ప్రభు బోధించిన శాంతి సందేశాన్ని సోదరులకు వినిపించారు..అంతకుమునుపు స్థానిక టీడీపీ నాయకులతో కలసి కేక్ కట్ చేసి ,సోదరులకు పంచారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పంపిన దుస్తులను కంబదూరు లో ఉన్న అన్ని చర్చలలో ఆ పార్టీ నాయకుల చేత క్రైస్తవ సోదరులకు , సోదరీమణులకు, దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఐపార్సపల్లి ప్రభాకర్, ఎరుకల ముత్యాలప్ప,డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు రఫీ, మాజీ ఉప సర్పంచ్ షఫీ, కార్పెంటర్ మెహబూబ్ , రాళ్లపల్లి రామకృష?, చెక్ పోస్ట్ రవి, వెంకటేష్, రాజు, నారాయణస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లెలో భారత్ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి101 వ ఘనంగా జన్మదిన కార్యక్రమం



**లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** లక్కీరెడ్డిపల్లి మండల కేంద్రం లో భారత దేశ మాజీ ప్రధాన మంత్రి భారత రత్న శ్రీ అటల్ బిహారి వాజపాయి 101వ జన్మదినాన్ని విజయవంతంగా లక్కీరెడ్డిపల్లి కూడలి నందు వినాయక స్వామి గుడి వద్ద ఘనంగా విజయవంతంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీనాయక్, మరియు బీజేపీ మండల ఇంచార్జి జానం బాలాజీ యాదవ్, గారి సమక్షంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో బి జె పి కిషాన్ మూర్చ సీనియర్ నాయకులు కోర్లకుంట. కృష?, లక్కీరెడ్డిలల్లి మాజీ అధ్యక్షులు జయచంద్ర నాయుడు, మండల కన్వీనర్ లక్కీ. శశిధర్, సీనియర్ నాయకులు చెంచర్ల. ఆంజనేయులు, రమణ గురు స్వామి, రిటైర్డ్ పంచాయతీ సెక్రటరీ రామాంజినేయులు, మండల నాయకులు గౌరి అబ్బాస్ అలీ ఖాన్, శంకరప్పా, రామచంద్ర, . విహెపి నాయకులు విశ్వనాధ్ రాయల్, మైనారిటీ నాయకులు సయ్యద్. మాక్సూద్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి గారిని కలిసిన

### మంత్రి రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**రామాపురం డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రామపురం మండలం రామాపురం లో ఉండే మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి గారిని కలిసి రామాపురం మండల రాజకీయ భవిష్యత్ కార్యక్రమాల గురించి చర్చించడం మరియు పార్టీని బలోపేతం చేయాలని రమేష్ రెడ్డి గారిని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గాలివీటి సురేంద్ర రెడ్డిసీనియర్ నాయకులు %మీా% వెంకట్రామీరెడ్డి , భవనం వెంకట్రాం రెడ్డి,రాంబసిరెడ్డి ,రామకృష? గౌడ్ ,బిజెపి మండల కన్వీనర్ గంప సుబ్బరాయుడు, ప్రసాద్ రెడ్డి ,నాగభూషణ్ రెడ్డి, పేయాల వెంకటసుబ్బయ్య, సహదేవ రెడ్డి మరియు గ్రామ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కీ.శే. శ్రీ బిజివేముల వీరారెడ్డి చిత్రపటానికి నివాళు లర్పిస్తున్న టిడిపి యువ నాయకులు కొంకుల రవి



**బద్వేల్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్) :** కడప జిల్లా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ప్రజా నాయకుడు, దివంగత మంత్రివర్యులు కీ.శే. శ్రీ బిజివేముల వీరారెడ్డి గారి 25వ వర్ధంతి సందర్భంగా ఆ మహానీయుడికి టిడిపి యువ నాయకులు కొంకుల రవి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గ ప్రగతికి ఆయన వేసిన పునాదులే నేటికీ మనకు స్ఫూర్తి అని ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా, పేదల సేవలో నిరంతరం అంకితభావంతో ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# ముందుంది ముసళ్ళ పండుగ.

## జూన్ వస్తే వరదలతోఆందోళనే!..





**వి.ఆర్.పురం,డిసెంబర్25(ప్రజాజ్యోతి)**ముందుందిముసళ్ళపండుగ క్యాలెండర్ లో జూన్ కనిపిస్తే ఆందోళనలు మొదలవుతుంది.ప్రతీ సంత్సరం గోదావరి బ్యాక్ వాటర్ భాదలే విపరీతంగా ఆందోళన కలిగిస్తున్నాయి.సుమారు5 నెలలు పాటు వరదలే,వరదలు,పనులేక ఆందోళనలో 5 నెలలు బాగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రేఖపల్లి,వాసులు ఆవేదన చెందుతున్నారు.చేద్దామంటే కూలి పనులు లేవు. పనులు మొదలు పెడదామంటే రైతుల భూములు గోదావరి బ్యాక్ వాటర్ లో ఉంటాయి.పేదల బతుకులు కష్టాల కడలిలో కొట్టుమిట్టాడు తున్నాయి.ఖరీదైన వైద్యం చేయాలంటే కాటికే అలాంటి ధీనమైన పరిస్థితులను పోలవరం నిర్వాసితులు ఎదుర్కోవాల్సి వస్తుంది.పోలవరం ప్రాజెక్టు నిర్మాణంకోసం సర్వంత్యాగం చేసాం.పాలకులకు మాత్రం కనికరం లేకుండా పోయిందని,పోలవరం నిర్వాసితులు ఆవేదన చెందుతున్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వ్యయం పెంచుతున్నారు.నిర్వాసితుల వ్యయంపై మాత్రం ద ృష్టిపెట్టడంలో అధికారులు,ప్రభుత్వం విఫలమౌతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కూటమిప్రభుత్వంలోనైనా నిర్వాసితులకు న్యాయం చేయాలని నిర్వాసితులు కోరుతున్నవైనాన్ని ప్రభుత్వాలు గుర్తించాలన్నారు.పోలవరం ప్రాజెక్టు అంచనాలు62,436 కోట్లకు పెరిగినా జీవితాలను త్యాగం చేసిన నిర్వాసితుల ఆర్%ఆ%ఆర్,ఇంటి టక్చర్ వ్యాల్యూ, పెంచక పోవడంతో నిర్వాసితుల జీవితాలు ఇబ్బందుల్లో పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని,ఆందోళన చెందుతున్నారు .ఏజెన్సీ ప్రాంతంలో పోలవరం నిర్వాసితుల బాధలు వర?నాతీతం.కూటమి పాలకులు రేఖపల్లి,పరిస్థితులపై అధ్యయనం చేయాలని,సరైన సమయంలో సర్వేలు నిర్వహించి ఆదుకోవాలని కోరుతున్నారు.ఇబ్బందులను భరించలేక పోతున్నామని ప్రతీ ఏడాది వరదలొచ్చి కష్టపడి సమకూర్చుకున్న ఫర్నీచర్, సామాన్లు,వానకు తడిచి పనికి రాకుండా పోతున్నాయని వాపోతున్నారు. ఏది ఏమైనా పోలవరం త్యాగధనులకు అన్యాయం చేయకుండా న్యాయం చేయాలని కోరుతున్నారు.

# జగన్ ప్రభుత్వ హయాంలో ఆలయాలకు మహర్దశ

## రాముని దయతో ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలి



**సంబేపల్లి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా సంబేపల్లె మండలం నారాయణరెడ్డిగారి పల్లె గ్రామం ముద్దినేని వాండ్లపల్లె లో నూతనంగా నిర్మించిన సీతారామాలయం లో 41 రోజుల పూజల అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజల లోశ్రీకాంత్ రెడ్డిజగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలకు మహర్దశ కలిగిందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సంబేపల్లె మండలం నారాయణరెడ్డి గారిపల్లె గ్రామ పరిధిలోని ముద్దినేని వాండ్లపల్లెలో నూతనంగా నిర్మించిన సీతారామాలయం లో 41 రోజుల పూజల అనంతరం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డికి గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. ఆయన చేతులమీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేసి దుస్సాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వ కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానాల శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా 76 ఆలయాలకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే నియోజకవర్గం లోని పలు ప్రాచీన, ప్రముఖ ఆలయాలకు సీజీఎఫ్ (నిధులు మంజూరు చేయిం చేందుకు ప్రత్యేకంగా కృషి చేసినట్లు తెలిపారు. ఆలయాల నిర్మాణాలు, అభివృద్ధితో గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ మరింతగా ఉట్టిపడుతుందటం ఆనంద ంగా ఉందన్నారు. రాముని దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి, రైతులు పంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీకాంత్ రెడ్డికి గ్రామస్థుల కృతజ్ఞతలుముద్దినేనివాండ్లపల్లెలోని సీతారామాలయానికి టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ నుంచి రూ.10 లక్షల నిధులు మంజూరు చేయిం చడంలో కీలక పాత్ర పోషించిన శ్రీకాంత్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను దుస్సాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ డైరెక్టర్ సేక్ వెంక టామిరెడ్డి, వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గ బీసీ సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్, సర్పంచ్ అలివేలమ్మ, మండల జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణారెడ్డి,సర్పంచ్ పలవలి అమర నాథ రెడ్డి, జెసిబి ప్రతాప్ రెడ్డి,బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతి నిధి విజయభాస్కర్, నియోజకవర్గ మేధావుల ఫోరమ్ అధ్య క్షుడు జానం రవీంద్ర యాదవ్, ట్రేడ్ యూనియన్ నేత చిన్న సంజీవయ్య, రాజా యాదవ్, దివాకర్ యాదవ్ ,రమణ, కోటి, శ్రీనివాసులు, మోటకట్ల రెడ్డి,మణి , ప్రహ్లాద తదితరులు పాల్గొన్నారు.

## నామన పరమేశ్వరరావు కి టిడిపి శ్రేణుల ఘన సన్మానం



**తాళ్లపూడి, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి న్యూస్:** రాజమండ్రి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా తాళ్లపూడి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నామన పరమేశ్వరరావు నియమితులైన సందర్భేలో తాళ్లపూడి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి దుస్సాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భేగా పరమేశ్వరరావు మాట్లాడుతూ పార్టీకి కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని ప్రతి ఒక్కరూ పార్టీకి కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నామన రవి,టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఉడతా వీరేంద్ర, గుండుబోగుల పోసిబాబు, జడ్డు శ్రీనివాస్,నామన లిఖిత్, గుండుబోగుల ప్రసాద్ ,షేక్ షరీఫ్, తాళ్లపూడి టిడిపి టౌన్ ప్రెసిడెంట్ ఉప్పే కేదారి, తెలుగు ప్రొఫెషనల్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షులు కడలి కిరణ్, గోలి మణికంఠ, మైగాపుల సంపత రావు, దూడల సత్తిబాబు, మోపిదేవి సత్యనారాయణ, స్వామి నాయుడు, వెలగల జవహర్, బండారు అంజి, రమేష్, మెట్ట సూర్యనారాయ ణ , ఎలిబోలు రాజు, కొమ్మనాపల్లి సత్యనారాయణ, గురుగబల్లి బాలక ృష? మరియు మండల తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## అంబరం...క్రిస్మస్ సంబరం

**- సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు**



**లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని లక్కిరెడ్డిపల్లి సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చి, లూథరన్ చర్చి నందు క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా చర్చిలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. బుధవారం అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున 3 గంటల వరకు క్రిస్మస్ ఆరాధనను నిర్వహించారు.చర్చి బృందం ప్రతినిధులు ప్రత్యేక గీతాలను ఆలపించారు.రెవరెండ్ ఫాదర్ ఎల్. విజయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరాధనతో క్రిస్మస్ వేడుకను ప్రారంభించారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి చిన్నారులతో కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు జననం వల్ల లోకానికి వెలుగు వచ్చిందని అన్నారు. క్రీస్తు జననం, మానవాళికి ఆయన అందించిన సందేశంతో పాటూ, శాంతి, ప్రేమ, ఆదరణలపై యేసు ప్రభువు ప్రపంచానికి చాటిచెప్పిన అంశాలను ఆయన వివరించారు.ఈ ఆరాధన కార్యక్రమంలో క్రైస్తవ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిపూడి కల్వరి టెంపుల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**- పాల్గొన్న కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్,ప్రముఖ జనసేన నాయకులు**



**కాకినాడ జిల్లా డిసెంబర్ 25( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ) :** ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో గల కల్వరి టెంపుల్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శంఖవరం మండలం జనసేన పార్టీ నాయకులు తలపంటి బుజ్జి ఆహ్వానం మేరకు కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అలాగే ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు తుమ్మల బాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్య కిరణ్ (బాబీ) పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో భాగస్వాములయ్యారు.అలాగే జనసేన తుని అత్య వైస్ చైర్మన్ కర్రం సుబ్రహ్మణ్యం, శంఖవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు గాబు సుభాష్లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.క్రిస్మస్ వేడుకలకు విచ్చేసిన ప్రజాప్రతినిధులను చర్చి నిర్వాహకులు సాలువలు, పూలదండలతో ఘనంగా సత్కరించారు. గ్రామస్తులు, క్రైస్తవ సంఘ పెద్దలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్నవారి కన్నీరు తుడిచిన ఖాకీ రాయచోటిలో మానవీయ పోలీసింగ్



**రాయచోటి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో తప్పిపోయిన 4 ఏళ్ల చిన్నారి శ్రీహాన్ ను పోలీసులు అత్యంత వేగంగా స్పందించి కేవలం 10 నిమిషాల్లో క్షేమంగా గుర్తి చారు. గురువారం ఉదయం మహ బూబ్ బాషా వీధిలో ఇంటి ముందు ఆడు కుంటున్న శ్రీహాన్ అకస్మాత్తుగా కనిపించకుండా పోవడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వీధులన్నీ గాలించినా ఫలితం లేకపోవడంతో అర్బన్ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు.ఫిర్యాదు అందగానే సీఐ బీవీ చలపతి వెంటనే ఎస్ఐ జహీర్ తో పాటు పోలీసు సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఒకవైపు సీసీ కెమెరాల పరిశీలన, మరోవైపు క్షేత్రస్థాయి సమాచారంతో పోలీసులు వేగంగా కదిలారు. అదే సమయంలో ఏడుస్తూ రోడ్డుపై వెళ్తున్న బాలుడిని గమనించిన స్థానికులు మసీదుకు చేర్చారు. మసీదు మైక్ ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని బాలుడిని గుర్తించారు.పోలీసులు బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించగా భావోద్వేగ దృశ్యాలు చోటు చేసుకున్నాయి. వేగవంతమైన,మానవీయ చర్యలపై జిల్లా ఎస్పీ ధీరజ్ పోలీసు బృందాన్ని అభినందించారు.

## నూతన సంవత్సరం నేపథ్యంలో హార్సిలీహిల్స్‌లో పోలీసుల ఆంక్షలు



**అన్నమయ్య జిల్లా డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** నూతన సంవత్సరం వేడుకల దృష్ట్యా హార్సిలీహిల్స్‌లో పోలీసులు ప్రత్యేక ఆంక్షలు విధించారు. డిసెంబర్ 31, 2025 ఉదయం నుంచి జనవరి 1, 2026 రాత్రి వరకు రెండు, మూడు చక్రాల వాహనాలకు కొండపైకి అనుమతి ఉండదని తెలిపారు. కార్లు, ఆర్టీసీ బస్సులకు మాత్రమే అనుమతి ఇస్తారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకూడదని హెచ్చరించారు. రాత్రి 12 గంటలకే సంబరాలు ముగించాలి. డ్రోన్లు, సీసీటీవీలతో నిఘా ఉంటుందని, పర్యాటకులు పోలీసులకు సహకరించాలని సూచించారు.


## కాజీపేట మండలంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మైదుకూరు మాజీ ఎమ్మెల్యే



**డిసెంబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలం లోని త్రిపురవరం గ్రామంలో లోని హరిజనవాడ నందు వై.యస్.ఆర్.సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి మహానంది వినోద్ కుమార్ రెడ్డి గ్రామంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో మాజీ మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి ప్రజలకి స్వీట్లు పంచి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఖాజీపేట మండల అధ్యక్షులు దుగ్గిరెడ్డి మోహన్ రెడ్డి,రాష్ట్ర ఐటి విభాగ జాయింట్ సెక్రటరీ లక్ష్మి నారాయణ రెడ్డి,త్రిపురవరం నాగసుబ్బారెడ్డి,మాజీ డీలర్ బాలకృష్ణ రెడ్డి,ఓబుల్ రెడ్డి,రెడ్యం చంద్ర శేఖర్ రెడ్డి,దువ్వూరు మండల అధ్యక్షుడు ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి,దుంపలగట్టు సర్పంచ్ రెడ్యం రామకృష్ణ రెడ్డి,సుంకేసుల కొండా రెడ్డి మండల మరియు గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిరుత దాడిలో ఆవు మృతి.

భయాందోళనలో రుద్రంపల్లి గ్రామస్తులు.
న్యాయం చేయాలని కోరుతున్న బాధిత రైతు.
అధికారుల నిర్లక్ష్యం వల్ల నేరుగా గ్రామాల్లోకి చొరబడుతున్న వన్య మృగాలు.



**కళ్యాణదుర్గం : డిసెంబర్ 25,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కుందుర్పి మండల పరిధిలోని రుద్రంపల్లి గ్రామంలో గురువారం సుమారు తెల్లవారు జామున గ్రామ శివారులోకి నేరుగా చిరుత చొరబడి ఆవు పై దాడి చేసి, చంపి తినేసింది.ఈ సంఘటనలో భీమప్ప గారి ఈరన్న అనే రైతు తీవ్రంగా నష్టపోయారు.పాడి కోసం పెంచుకున్న ఆవును చిరుత చంపి తినడంతో రైతు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు .అటవీ శాఖ అధికారులు గుర్తించి,తనకు ఎలాగైనా న్యాయం చేయాలని,అదే విధంగా చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,సంఘటన స్థలం వైపు ఏ రైతు కూడా,గొర్రెల కాపరులు వంటి వారు ఎవరు వెళ్లకూడదని రైతు ఈరన్న వివరించారు.ముఖ్యంగా చిరుత సంచారంపై ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు పలుమార్లు ఇటువంటి సంఘటనలు జరుగుతున్న ఎందుకని గుర్తించక పోవడమేమిటని రైతుల్లో చర్చనీయ అంశంగా పేర్కొంది.అటవీ శాఖ అధికారుల నిర్లక్ష వల్లే చిరుతలు వచ్చినట్టు,నేరుగా గ్రామాల్లోకి వన్య మృగాలు చొరబడుతున్నాయని,అదే విధంగా మృగాలు గ్రామాల్లోకి చొరబడటంతో రైతులు,ప్రజలందరూ కూడా భయాందోళన చెందుతున్నారని,ఇపటికైనా వీటిని గుర్తించి వన్య మృగాలు గ్రామాల్లోకి ప్రవేశించకుండా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు జాగ్రత్త వహించాలని గ్రామస్తులు కోరారు.

## సభా ప్రాంగణాన్ని పరిశీలించిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**రామాపురం డిసెంబర్ 25( ప్రజా జ్యోతి):** అన్నమయ్య జిల్లా రామాపురం మండల పరిధిలోని హెచ్.పీ పెట్రోల్ బంక్ ప్రక్కన ఈనెల 28న ఏర్పాటు చేసిన మండిపల్లి నాగిరెడ్డి సభ ప్రాంగణమును గురువారం మంత్రి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పరిశీలించారు. మండల నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి సభను విజయవంతం చేయాలని నాయకులకు సూచించారు.అనంతరంమండల టిడిపి నాయకులు వీరబల్లి నాగ బసిరెడ్డి ఏర్పాటు చేస్తున్న సభా ప్రాణాన్ని పరిశీలించారు. ఆదివారం జరిగే సభను అందరూ కలిసి విజయవంతం చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సురేందర్ రెడ్డి. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి. నాయకులు నాగ బసిరెడ్డి, చంద్రమౌళి, ఎం ఎల్ వెంకట్రామిరెడ్డి, పప్పిరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,దేరంగుల శ్రీనివాసులు. ఆజాం. దేవదర్శన్ రెడ్డి, సహదేవరెడ్డి టిడిపి పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంపాలవెంకటరమణ, శివారెడ్డి, శంకర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ అబ్జర్వర్ గా దొడగట్ట నారాయణ ఎంపిక.

### టౌన్ అబ్జర్వర్ గా బ్రహ్మ సముద్రం మండల ఎంపీపీ,చంద్రశేఖర్ రెడ్డి నియామకం.

### ఇద్దరినీ ఘనంగా సన్మానించిన వైసీపీ శ్రేణులు.



**కళ్యాణదుర్గం : డిసెంబర్ 25,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు రూరల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ గా దొడగట్ట నారాయణ ను మరియు కంబదూర్ టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ గా బ్రహ్మసముద్రం మండలం ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డిని, వైసీపీ పార్టీ అధిష్టానం నియమించిన సందర్భంగా నేడు కళ్యాణదుర్గం మండలం ఎంపిపి.మార్తమ్మ ఆంజనేయులు వారి స్వగృహంలో వైసీపీ పార్టీ నాయకుల సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం మండలం వైస్ ఎంపీపీ అనురాధమ్మ,వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంత రెడ్డి,వైయస్సార్సీపి విద్యార్థి విభాగం నాయకుడు,మాజీ వక్ఫ్ బోర్డ్ సభ్యుడు షేక్షావలి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి నరేష్,వైయస్సార్సీపి యువజన విభాగం తాలూకు ఉపాధ్యక్షుడు పులికల్ మల్లీ,వైయస్ఆర్సీపీ యువజన నాయకుడు వేణు,వైసిపి నాయకుడు కుర్లపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయమని విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి




**వీరబల్లి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** శాంతి, కరుణ, ప్రేమ, సేవ అన్న క్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయమని విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా వీరబల్లిలోని చర్చి వద్ద విఆర్డిఎస్ సంస్థ ఫాస్టర్ నోయల్ తో కలిసి క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపి కేకు కట్ చేశారు. సురేంద్రారెడ్డి మాట్లాడుతూ అందరిని ప్రేమించాలి, శాంతి మార్గంలో నడవాలి, సేవాభావంతో జీవించాలి అని సూచించారు. ఫాస్టర్ నోయల్ అంతా ఐకమత్యంతో ఉండి, ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవర్చుకోవాలని, క్రీస్తు మార్గంలో నడుస్తూ సాటి మనిషికి మేలు చేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని గుర్తుచేశారు.లోకేష్, హరి, భూషణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లా సాధనకు బలంగా నిలిచి - చెయ్యురు నది నందు జల దీక్షలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్

### ప్రజల గళానికి స్వరం రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాలని జేఏసీ నాయుకులు తో కలిసి జల దీక్షలో పాల్గొన్న అరవ శ్రీధర్




**రాజంపేట డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** నందలూరు చెయ్యేరు నది వద్ద జేఏసీ ఆధ్వర్యంలో రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన జల దీక్ష కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరవ శ్రీధర్ మాట్లాడుతూ రాజంపేట జిల్లా సాధన అనేది ప్రజల ఆకాంక్ష అని, దీనికోసం ప్రజలు చేపట్టిన ఉద్యమానికి తాము పూర్తిగా అండగా నిలుస్తామని తెలిపారు. రాజంపేటకు జిల్లా హోదా రావడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు పరిపాలనా సౌలభ్యం పెరుగుతుందని, అభివృద్ధి వేగంగా జరుగుతుందని అన్నారు.ప్రజల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, రాజంపేట జిల్లా సాధన కోసం చివరి వరకు పోరాడతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని ఉద్యమానికి మద్దతు తెలిపారు.

# సిఎస్ఐ టౌన్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### క్రీస్తు పుట్టుక సందేశం ఇచ్చిన - రెవరెండ్ జీవన్ కుమార్

### భక్తులతో కిటకిటలాడిన కమలాపురం సిఎస్ఐ టౌన్ చర్చి.



**డిసెంబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కమలాపురం పట్టణంలోని సిఎస్ఐ టౌన్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, రాత్రి క్రీస్తు పుట్టుకను స్మరించుకుంటూ భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ఐ టౌన్ చర్చిలో క్రిస్మస్ సందేశాన్ని రెవరెండ్ జీవన్ కుమార్ అందించారు. ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ అనేది ప్రేమ, శాంతి, త్యాగానికి ప్రతీక అని, మానవాళి రక్షణ కోసం ఈ లోకానికి జన్మించిన యేసు క్రీస్తు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు.క్రీస్తు పుట్టుక ద్వారా దేవుని ప్రేమ ప్రపంచానికి తెలియజేయబడిందని ఆయన పేర్కొన్నారు. గురువారం రాత్రి సండే స్కూల్ విద్యార్థులచే ఏర్పాటు చేసిన డ్రామాలు, డాన్స్‌లు, క్రీస్తు పుట్టుక నాటకము అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు ప్రదర్శించిన నాటకాలు క్రిస్మస్ పండుగ ప్రత్యేకతను, యేసు క్రీస్తు జన్మ కథను చక్కగా ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమాలను వీక్షించేందుకు కమలాపురం పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు, క్రీస్తు పుట్టుక సందర్భంగా నిర్వహించిన భజన కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. సిఎస్ఐ టౌన్ చర్చిలోని సంఘ సభ్యులు, సండే స్కూల్ చిన్నారులు, విశ్వాసులు కలిసి క్రిస్మస్ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. సిఎస్ఐ టౌన్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించాయి.

# గ్రామ సభలో రోడ్ భద్రతపై పోలీసుల సందేశం

### మైనగానపల్లిలో గ్రామ సభ - చట్టాలపై అవగాహన, సామాజిక బాధ్యతపై చర్చ

### బాలికల రక్షణపై కఠిన చర్యల హెచ్చరిక



**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 25:** గుడిబండ: మండలంలోని మైనగానపల్లి గ్రామంలో గురువారం గ్రామ సభ ఘనంగా నిర్వహించబడింది. గ్రామస్థుల చట్టపరమైన అవగాహనను పెంపొందించేందుకు, సామాజిక బాధ్యతను గుర్తు చేయడానికే ఈ సభను ఏర్పాటు చేశారు. గ్రామస్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై చురుకుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో రోడ్ ప్రమాదాల నివారణ, బాలికలపై జరుగుతున్న నేరాలపై చట్టపరమైన చర్యలు, వాహన చట్టాల పాటింపు, అలాగే అసాంఘిక కార్యకలాపాలపై తీసుకునే కఠిన చర్యల గురించి వివరంగా చర్చించబడింది. ప్రజలు చట్టాలను గౌరవించాలన్న సందేశాన్ని అధికారులు స్పష్టంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుడిబండ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ ముఖ్య అతిథిగా పాల్గొని, చట్టాలపై ప్రజలకు స్పష్టతనిచ్చారు. ఆయన మాట్లాడుతూ %-% "చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ప్రతి పౌరుడి బాధ్యత. రోడ్ సురక్షిత చర్యలు పాటించకపోతే ప్రాణాలు పోవచ్చు. బాలికలపై నేరాలు జరగకుండా సమాజం మొత్తం అప్రమత్తంగా ఉండాలి" అని తెలిపారు.పోలీస్ కానిస్టేబుల్ నాగేష్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, వాహన చట్టాలపై వివరాలు అందించారు. హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ఎదురయ్యే సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ గ్రామ సభ ద్వారా ప్రజల్లో చట్టపరమైన చైతన్యం పెరిగేలా చర్యలు తీసుకోవడం, గ్రామ స్థాయిలో శాంతి భద్రతలు మెరుగుపరచడం లక్ష్యంగా అధికారులు కృషి చేస్తున్నారు.


## రాజంపేట అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ

### జేఏసీ మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్ష




**రాజంపేట డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** రాజంపేట అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ జేఏసీ మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్షలో రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారి ఆదేశం మేరకు, రాజంపేట మండల పార్టీ అధ్యక్షుడు మేడికొండ రవికుమార్ నాయుడు గారి ఆధ్వర్యంలో ఈరోజు16వ రోజు రిలే నిరాహార దీక్ష లో హెచ్ చర్లోపల్లి, గుండ్లూరు గ్రామపంచాయతీ కి చెందిన చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలుపెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది . ఈ కార్యక్రమంలో హెచ్ చెర్లోపల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడు దొమ్మరాజు శివరామరాజు, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి రాఘవ జగదీశ్వర్ రాజు, ప్రభాకర్ రాజు, వెంకట్ రాజు, గుండ్లూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు కూనా శివప్రసాద్, జూటూరు చిన్నికృష్ణ, సింగల్ విండో డైరెక్టర్ రెడ్డి శేఖర్, ఆకుల రవికుమార్, సాయి రామచంద్ర, కోడూరు హరి బాబు, సంగరాజు రామరాజు, దొమ్మరాజు సుధీర్, దొమ్మరాజు సాయి పాల్గొన్నారు. మేడికొండ రవికుమార్ నాయుడు గారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం, పాలకులు రాజంపేట ప్రజలను దగా చేశారని, దుర్మార్గంగా, అన్యాయంగా రాజంపేట అన్నమయ్య జిల్లా కేంద్రంగా చేయకుండా, కుట్రబుద్ధితో ఎటువంటి సౌకర్యాలు లేని రాయచోటిని అన్నమయ్య జిల్లా కేంద్రంగా చేయడం చాలా బాధాకరమని తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వము లోని పెద్దలను మెప్పించి ఒప్పించి రాజంపేట అన్నమయ్య జిల్లా కేంద్ర సాధించుకుంటామని తెలియజేశారు.

## బ్రహ్మంగారిమఠం అభివృద్ధిపై చర్చించడం మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట



**డిసెంబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** బ్రహ్మంగారి మఠం నందు ఉన్న రోడ్లు, దేవాలయాలు అభివృద్ధి పరచుటకు అవసరమైన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ మీద చర్చించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. గురువారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ హైదరాబాద్ నందలి తన కార్యాలయంలో సంబంధిత కన్సల్టెన్సీ టీం తో బ్రహ్మంగారి మఠం నందలి ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయినటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం, ఈశ్వరి దేవి మఠము, కక్కయ్య స్వామి మఠము, పోలేరమ్మ గుడి, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గారు నివసించిన నివాసము అదే విధంగా మఠము నందలి రోడ్ల విస్తరణకు కేంద్ర ప్రభుత్వమునకు సంబంధించిన ప్రసాదం స్కీము 50 కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు పంపి, దానికి అవసరమైన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయుటకు తన సొంత నిధులు 7 లక్షల రూపాయలు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా కన్సల్టెన్సీ టీం తో భక్తుల సౌకర్యార్థం వసతి గృహాల నిర్మాణం, కళ్యాణకట్ట, గ్రానైట్ ఫ్లోరింగ్, లడ్డు మరియు ప్రసాదం కౌంటర్ల ఏర్పాటు, భక్తుల క్యూ లైన్ ఏర్పాటు, మాడ వీధుల అభివృద్ధి, భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ నిర్మాణం అలాగే నాలుగు రోడ్ల కూడలి అభివృద్ధి, మఠం సెంటర్ నందు విద్యుత్ దీపాల ఏర్పాటు, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నివాస గృహ పునరుద్ధరణ అలాగే స్వామివారి చరిత్రను తెలియజేస్తూ మ్యూజియం ఏర్పాటు అలాగే పోలేరమ్మ గుడికి రోడ్డు నిర్మాణ తదితర అభివృద్ధి కార్యక్రమాల డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ మీద సుదీర్ఘంగా చర్చించి, తన సలహాలు సూచనలు అందించి త్వర గతిన పూర్తి రిపోర్ట్ ఇవ్వాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శంకర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**వేలేరుపాడు :25 డిసెంబర్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ ) :** వేలేరుపాడు మండలం రుద్రమకోట గ్రామానికి చెందిన మోదుగు, రాంబాబు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేట్ ఆసుపత్రి లో చేరి చికిత్స చేయించుకున్నాడు, అందుకు అయినా ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కి టీడీపీ అధ్యక్షులు అమరవరపు ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకోగా ఎంపీ పుట్టా, మహేష్ సహకారంతో 72 వేల రూపాయలు చెక్కు మంజూరు చేయడం జరిగింది, ఈ యొక్క చెక్కును స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షులు చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమం లో తెలుగు యువత అధ్యక్షులు కోటిపల్లి, ముత్యాలరావు, నూపా శ్రీరాములు, కరుటూరి, రాధ కృష్ణ, బీరం, అంజి, ఆకుల, దొరబాబు తదితరులు పాల్గొన్నారు

## యండిపిస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కడప జిల్లా యండిపిస్ నాయకులు



**అన్నమయ్య జిల్లా డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** అన్నమయ్య రాయచోటి పట్టణంలోని మాదిగ దళ పోరాట సమితి(యండిపిస్) కార్యాలయంలో కడప జిల్లా యండిపిస్ అధ్యక్షులు వీరపు శేఖర్ గారి ఆధ్వర్యంలోని మాదిగ దళ పోరాట సమితి నాయకులు రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం దుశ్యాలువతో సత్కరించారు. అనంతరం కడప జిల్లా ఇంచార్జిగా అడ్వకేట్ విశ్వనాథ్ గారిని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా యండిపిస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గా వారితో మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగల సమస్యలపై వెంటనే స్పందిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ మాదిగల అభివృద్దే ప్రధాన ధ్యేయంగా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యండిపిస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సీవీ రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నకేశవులు, యండిపిస్ కడప జిల్లా ఇంచార్జ్ %ఎ%అడ్వాకెట్ విశ్వనాథ్, నాగేశ్వర పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com